నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
1
శనివారం 12 ఆగస్టు 2023

మంత్రి పరామర్శ

నవతెలంగాణ-మద్దిరాల

మండలపరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు నల్లాని శ్రీనివాసరావు తల్లి నల్లాని సరస్వతి(చెల్లెమ్మ) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పరామర్శించారు.ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఎస్‌ఏ.రజాక్, ఎంపీపీ గుడ్ల ఉపేంద్రవెంకన్న,జెడ్పీటీసీ కన్నా సురంభవీరన్నగౌడ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, రవీందర్‌రావు, ఎంపీటీసీ నాగెల్లి శ్రీలత, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సీనియర్ సివిల్ జడ్జి జట్టా శ్యాంకుమార్ అన్నారు.శుక్రవారం స్థానిక కోర్టులో నిర్వహించిన క్రీడలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.ప్రతిఏడాది ఆగస్టు 15 సందర్భంగా కోర్టులో న్యాయవాదులకు వివిధ క్రీడా పోటీలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షనీయమన్నారు.క్రీడలలో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు.తాను కూడా జూనియర్స్ జడ్జి మారుతిప్రసాద్‌తో కలిసి ఈ క్రీడాపోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీనివాసరావు న్యాయవాదులు ఎం.నాగేశ్వరరావు, ఎంఎస్ రాఘవరావు,కుక్కడపు నర్సింహారావు, బాలకృష్ణ, రవికుమార్, నట్టె సత్యనారాయణ,సైదులు,జక్కుల వీరయ్య,మీసాల అంజయ్య,నగేష్,రాథోడ్, పి.వెంకట్‌రెడ్డి, సైదా, పీ .వీరయ్య,బొడిగె నరేశ్,గోపినాథ్, లతీఫ్, సుంకరి క్రాంతికుమార్,విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



గత రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉంటూ వచ్చిన నకిరేకల్ నియోజకవర్గం.. అనాథలా మారిపోయిందనే చెప్పాలి. 2018 ఎన్నికల నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిని పెట్టలేకపోయింది. నిజానికి క్షేత్రస్థాయిలో క్యాడర్ బలంగా ఉన్నా.. పార్టీని ముందుకు నడిపేవారు లేక.. శ్రేణులు గందరగోళంలో పడిపోయారు. కోమటిరెడ్డి బ్రదర్స్ పార్టీలో సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయాక పార్టీ పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యింది. ఇదే సమయంలో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్‌లో గ్రూప్ వార్ తారాస్థాయికి చేరడంతో పార్టీ శ్రేణుల్లో కలవరం మొదలయ్యింది.

నకిరేకల్ కాంగ్రెస్‌కు దిక్కేది..?

- గ్రూప్‌వార్‌తో పార్టీ శ్రేణుల అయోమయం
- పార్టీని ముందుకు నడిపేవారేరీ..?
- క్షేత్రస్థాయిలో బలంగా ఉన్నా.. నో యూజ్..
- క్యాడర్‌ను డిస్టబ్ చేస్తున్న లీడర్లు

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నకిరేకల్ నియోజకవర్గం నుంచి ప్రస్తుత టీఆర్ఎస్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున గెలిచారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో లేకపోవడం.. పెద్దగా చెప్పుకునే స్థానాలను గెలవకపోవడంతో కొన్ని ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో చిరుమర్తి టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వాస్తవంగా చెప్పాలంటే.. కాంగ్రెస్ పార్టీకి సిట్టింగ్ స్థానంగా చెప్పాలి. చిరుమర్తి లింగయ్య టీఆర్ఎస్‌లోకి వెళ్లినా.. పార్టీ క్యాడర్ మాత్రం బలంగా కాంగ్రెస్‌లోనే ఉండిపోయింది. ఇదేసమయంలో టీఆర్ఎస్‌లో గ్రూప్ పోరు ఉండడం వల్ల.. ఆ పార్టీలోకి వెళ్లలేక సైతం పార్టీ శ్రేణులు కాంగ్రెస్‌లోనే ఉండిపోయారు. నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ ప్రత్యామ్నాయంగా ఉంటుందనే చర్చ లేకపోలేదు.

ముందుకు నడిపేవారు లేక..

నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్‌ను ముందుకు నడిపేందుకు నేతల కొరత పుష్కలంగా ఉంది. నిజానికి నకిరేకల్‌లో మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, దైద రవీందర్, కొండేటి మల్లయ్య తదితరులు కాస్తో కూస్తో హడావిడి చేస్తున్నారు. కానీ కోమటిరెడ్డి బ్రదర్స్ కాంగ్రెస్‌లో యాక్టివ్‌గా ఉన్నంత కాలం దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీని నడిపే ప్రయత్నం చేశారు. అడపాదడపా పార్టీ నాయకత్వం ఇచ్చిన కార్యక్రమాలు చేస్తూ వచ్చారు. కానీ నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన కొండేటి మల్లయ్య నకిరేకల్ కాంగ్రెస్ పాలిటిక్స్‌లోకి ఎంటర్ కావడంతో పార్టీలో గ్రూప్ వార్‌కు ఆజ్యం పోసినట్టయ్యింది. మరోవైపు ఉత్తమ్ కుమార్ రెడ్డి అనుచరుడిగా చెప్పుకుంటూ నలగాటి ప్రసన్నరాజ్ తాజాగా తెరపైకి వచ్చారు. నలగాటి ప్రసన్నరాజ్ సహజంగానే ఎలక్షన్స్ హడావిడి మొదలైతే.. నకిరేకల్ నియోజకవర్గంలో కన్పిస్తుంటారు. తర్వాత మళ్లీ ఎలక్షన్స్ వరకు పెద్దగా కన్పించబోరనే ప్రచారమూ లేకపోలేదు. నిజానికి 2018 ఎలక్షన్ సీజన్ కంప్లీట్ కాగానే ప్రస్తుతం యాక్టివ్‌గా ఉంటున్న నేతలు ఎవ్వరూ నియోజకవర్గంలో కన్పించలేదు. కానీ ఎలక్షన్ సీజన్ మొదలవ్వగానే నియోజకవర్గంలోకి వచ్చారంటూ సొంత పార్టీ శ్రేణులే పెద్దఎత్తున ఆరోపిస్తుండడం గమనార్హం. ఒక్క మాటలో చెప్పాలంటే.. కాంగ్రెస్ పార్టీ లీడర్లే.. పార్టీ శ్రేణులను డిస్టబ్ చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు.

నాయకత్వం చొరవ తీసుకోవాల్సిందే..

సిట్టింగ్ స్థానంగా చెప్పుకునే నకిరేకల్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై పార్టీ నాయకత్వం దృష్టి సారించకపోవడంతోనే పరిస్థితి ఇలా తయారయ్యిందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. నకిరేకల్ కాంగ్రెస్‌లో గ్రూప్ వార్ ఉండడం వల్ల క్యాడర్ ఎవరి వెంట నడవాలో తెలియక బయటకు రావడం లేదు. నియోజకవర్గ పార్టీకి ఎవరినో ఒకరిని బాధ్యులుగా ప్రకటించకపోతే.. పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందనడంలో ఏలాంటి సందేహం లేదు. ఇదే సమయంలో ఎన్నికల సీజన్ మొదలైన తరుణంలో నియోజకవర్గ ఇంఛార్జిని ప్రకటిస్తే.. మిగిలిన నేతలు పార్టీలోనే ఉంటారా..? జంప్ చేస్తారా..? క్యాడర్‌ను కాపాడుకునే ప్రయత్నం టీపీసీసీ నాయకత్వం చేస్తుందా.? అన్న అనుమానం లేకపోలేదు. దీనికితోడు నకిరేకల్ కాంగ్రెస్ పార్టీలో టీఆర్ఎస్‌కు కోవర్టులు ఉన్నారనే ఆరోపణలు లేకపోలేదు.

సంక్షేమ పథకాల ఎంపికలో రాజకీయ జోక్యం తగదు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి

నవతెలంగాణ-నకిరేకల్



ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపికలో రాజకీయ జోక్యం తగదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు మర్రి వెంకటయ్య అధ్యక్షతన పట్టణ, మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను గ్రామ సభల ద్వారా అర్హులైన పేదలను ఎంపిక చేసి వారికి అందే విధంగా కృషి చేయాలన్నారు. బీసీ కులాలలోని వృత్తిదారులకు వ్యక్తిగత రుణం ప్రకటించిన ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఉన్న అర్హులను గుర్తించి రూ. లక్ష రుణం అందించాలన్నారు. దళిత బంధు, గృహలక్ష్మి సంక్షేమ పథకాలలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలన్నారు. గృహలక్ష్మి పథకం దరఖాస్తుల గడువు తేదీని ఈ నెల 30 వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు గడువును మూడు రోజులు ఇవ్వడం వల్ల అర్హులైన పేదలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం పునరాలోచించి గడువు తేదీని పొడిగించాలని చెప్పారు. ఎంపిక సమయంలో సరైన సర్టిఫికెట్లు అందించలేదన్న నేపంతో అర్హులకు అన్యాయం చేయొద్దన్నారు. అర్హత కలిగిన పేదలకు రూ.మూడు లక్షలు గృహలక్ష్మి పథకం కింద ఇవ్వడంతో పాటు ఇంటి స్థలాన్ని ప్రభుత్వమే కేటాయించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని పేదలు ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారికి కూడా గృహలక్ష్మి కింద ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారీ ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, మండల కార్యదర్శి రాచకొండ వెంకన్న, పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, మండల, పట్టణ కమిటీ సభ్యులు ఏర్పుల తాజేశ్వర్, ఒంటెపాక కృష్ణ, సా కుంట్ల నరసింహ, కొప్పుల అంజయ్య, పుట్ట ముత్తి రాములు, దుర్గారావు, నాగమణి, పన్నాల శశికళ, ఎరుకల అంజయ్య, గండమల్ల బాలస్వామి, పరమేశ్, లక్ష్మీ నర్సు పాల్గొన్నారు.

2003లో సెలెక్టయిన ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి



- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు


నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రవ్యాప్తంగా 634 మంది ఈసీఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.శుక్రవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో ముందు దీక్ష చేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎంలకు ఆయన సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ 23 సవంత్సరాలుగా ప్రభుత్వం ఇచ్చే ప్రతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసేవారన్నారు.2002 లో నోటిఫికేషన్ ద్వారా ఎగ్జామ్స్ రాసి డిస్ట్రిక్ట్ సెలెక్షన్ ద్వారా 2003 న సెలెక్ట్ అయ్యి ఉద్యోగంలో చేరారని చెప్పారు.అప్పట్నుంచి ఇప్పటి వరకు చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ ప్రభుత్వం ఇచ్చే ప్రతి పోగ్రామ్ కూడా విజయవంతం చేస్తున్నప్పటికీ అందరితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 634 మంది జిల్లాలో 24 మంది పని చేస్తున్నా కనీసం ప్రభుత్వానికి కనికరం లేకపోవడం అన్యాయమన్నారు.ప్రతిరోజు 18 రకాల యాప్‌లు, 36 రకాల ఆఫ్ లైన్,ఆన్‌లైన్ రికార్డు మెయింటెన్స్ చేస్తూ ఒత్తిడికి గురై వయస్సు మీద పడి మానసికంగా కుంగిపోతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, విజయలక్ష్మి, మంజుల, భాను, జయశ్రీ, ఉమామహేశ్వరి, శ్రీలత, గోపమ్మ, నాగలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాల ద్వారానే ... సమస్యలు పరిష్కారం

- సీపీఐ(ఎం) ఎండి.జహంగీర్

నవతెలంగాణ - భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక ప్రజా సమస్యలు పెండింగ్‌లోనే ఉన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక వాగ్దానాలు ఇచ్చినా ఆచరణకు నోచుకోవడం లేదు. ఆ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజా ఉద్యమాల ద్వారానే సాధ్యమవుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పేర్కొన్నారు. నవతెలంగాణతో ప్రత్యేక ఇంటర్వ్యూ...

జిల్లాలో ఉన్న సమస్యలు?

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజల జీవన ప్రమాణాన్ని దెబ్బతీస్తున్న మూసీ జల కాలుష్య నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. ప్రక్షాళనకు నిధులు ఇవ్వడంలో కేంద్రం కపట ప్రేమ చూపిస్తున్నది. గంగానది ప్రక్షాళనకు రూ. 20 కోట్లు కేంద్ర ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు నిధులు కేటాయించాలి. మూసి పరిహక ప్రాంతంలోని బస్వాపురం రిజర్వాయర్ ద్వారా కాలువలను చెరువులకు లింకు చేసి గోదావరి జలాలను అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది.

సాగునీటి సమస్యలు?

చిన్న నీటి వనరులైన బునాది గాని కాలువ, పిలాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాలువ పనులు దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ పూర్తి కాలేదు. ఇది పాలకుల చేతకానితనానికి నిదర్శనం. భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలోని నృసింహ రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయడంలో ప్రభుత్వం గడువులు పెడుతూ ముందుకు వెళ్తుందే తప్ప స్పష్టత లేదు. గంధమల్ల రిజర్వాయర్ ప్రాజెక్టు జాడ ఊసే లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై వివరణ ఇవ్వాలి. నారాయణపురం మండలంకు నిరందంచే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు ప్రాజెక్టు డీటెయిల్స్ ను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నాం. వంద ఏండ్ల క్రితం నిర్మించిన ఆసీఫ్‌నహర్ కాలువ కట్ట శిథిలావస్థకు చేరుకుంది. పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపట్టాలి. గోదావరి జలాలతో వడపర్తి కాలువలోకి నిరుందించేందుకు చోక్ల తండా వద్ద తూము పనులు చేపట్టాలి. భువనగిరి పెద్ద చెరువుకు గోదావరి జలాలు తరలించాలి.

భూ సమస్యలు?

జిల్లాలో గతంలో దళితులకు బీసీలకు కేటాయించిన భూములు ప్రభుత్వం తిరిగి తీసుకుంటూ వారికి తీవ్రమైన నష్టం చేకూరుస్తుంది . పేదలకు సాగుభూమి, ఇంటి స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవు. పేదలకు భూములు ఇచ్చేది లేదని పలు మండలాల్లో భూ పంపిణీపై నిషేధం పెట్టారు. గతంలో ఇంటి స్థలాల కోసం కేటాయించిన భూములు సర్టిఫికెట్లు ఉన్న భూమిని అప్పగించకుండా రెవెన్యూ శాఖ ఇబ్బందుల గురిచేస్తుంది డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ తాత్సరం చేస్తున్నారు. ఇంటి నిర్మాణానికి స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వం 125 గజాల స్థలాన్ని ఇవ్వాలి జిల్లాలో భూ పంపిణీకి అవకాశం ఉన్న కేంద్రాలను గుర్తించి పేదలందరికీ సాగు భూమి పంపిణీ చేయాలి.

వైద్య సౌకర్యాలు ఎలా ఉన్నాయి?

జిల్లాలో వైద్య సౌకర్యాలు నామమాత్రంగానే ఉన్నాయి. కేంద్ర ఆస్పత్రుని ఆధునీకరించి అన్ని వసతులు కల్పిస్తామన్న నేటి వరకు పూర్తిస్థాయిలో పనులు జరగలేదు. ఆధునిక భవన నిర్మాణం చేపట్టాలి. వైద్య సిబ్బందిని నియమించాలి. రామన్నపేట, ఆలేరు, మోత్కూరు, యాదగిరిగుట్ట ఆస్పత్రులను ఏరియాస్పత్రులుగా అభివృద్ధి చేయాలి. బీబీనగర్ ఎయిమ్స్ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో ఇన్ పేషెంట్ సౌకర్యాలు కల్పించాలి. సిబ్బంది పనితీరుపై ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలి. జిల్లాలో ఎయిమ్స్ సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి సంచార వైద్యం ద్వారా విస్తృతమైన వైద్య సేవ అందించాలి.

విద్యా సౌకర్యాలు ?

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలలు లేకపోవడం బాధాకరం. వెంటనే వాటిని ఏర్పాటు చేయాలి. మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి. విద్యార్థులు ఐఏఎస్ ఐపీఎస్ ఐఆర్ఎస్ లాంటి, ఉన్నత ఉద్యోగాల్లో, కాంపిటేషన్ పరీక్షలలో రాణించడనికి ఇంటర్, డిగ్రీ, పిజి కళాశాలలోనే ప్రత్యేకమైన తరగతుల ద్వారా బోధన విధానాన్ని తీసుకురావాలి. బాలికలకు క్రీడలలో, కరాటే లో కుంగ్‌ఫూ లాంటి వాటిలో శిక్షణ ఇవ్వాలి.

మౌలిక సదుపాయాలు?

ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి వచ్చే రోడ్లు అన్ని గుంతలతో నిండిపోయాయి. వాటికి వెంటనే మరమ్మతులు, రోడ్డు వెడల్పు చేయించి ఆ రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలి.

వ్యవసాయం?

ఇటీవల కురిసిన వర్షాలతో తీవ్రమైన పంట నష్టం జరిగింది. ప్రభుత్వమే ఉచితంగా విత్తనాలను అందించాలి. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ఇవ్వడమే కాకుండా సకాలంలో కొనుగోలు చేయాలి. కొనుగోలు కేంద్రాల వద్ద నుండి వెంటనే గోదాములకు తరలించడానికి వాహనాలను అందు బాటులోకి తేవాలి. కౌలు రైతులకు రైతుబంధు అందించాలి. రైతులకు లాభం వచ్చే వాణిజ్య పంటల్లో వారికి శిక్షణ ఇచ్చి విత్తన సబ్సిడీ ఇవ్వాలి. కూరగాయలు ఇతర పంటలకు ప్రోత్సాహం కల్పించాలి.

వృత్తి దారుల సమస్యలు?

జిల్లాలో వృత్తిదారులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా గీత కార్మికులు తాటి చెట్ల మీద నుండి తరచుగా పడి మృతి చెందుతున్నారు. మత్స్య కార్మికులు చెరువులలో పడి చనిపోతున్నారు. వీరికి అధునాతన పద్ధతిలో శిక్షణ ఇప్పించి వారికి కావలసిన పరికరాలను అందించాలి. చేనేత ఇతర వృత్తిదారులకు జిల్లాలో ప్రత్యేక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి వారికి శిక్షణ కల్పించాలి.

సమస్యల పరిష్కారానికి మీరు చేస్తున్న పనులు?

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రజా ఉద్యమాల ద్వారానే పరిష్కారం అవుతాయి అందులో భాగంగా ప్రజల సమస్యలపై ప్రజలను చైతన్యవంతం చేసి ఐక్య పోరాటాలకు సిద్ధం చేస్తున్నాం.కార్యకర్తలు నాయకులు జిల్లా వ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుంటారు. కార్యాచరణ రూపొందిస్తారు. ఈ నెల 14న సమస్యల పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, ఈ నెల 21న చలో జిల్లా కలెక్టరేట్ నిర్వహించి మహాధర్నా నిర్వహిస్తాం. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి పెంచుతామన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్స్ బెల్లి దానయ్య, S/o. Late ఇస్తారి, వయస్సు: 58 సంగరాలు, వృత్తి : వ్యాపారం, R/o. ప్లాట్ నెం. 30 & 31, కనకదుర్గ కాలనీ, నల్లగొండ పట్టణం & జిల్లా మరియు బెల్లి చిన అంజయ్య, తండ్రి. ఇస్తారి, బెల్లి పెద్ద అంజయ్య, తండ్రి. ఇస్తారి, బెల్లి స్వామి, తండ్రి. లింగయ్య, బెల్లి కృష్ణయ్య, తండ్రి పెద్ద అంజయ్యల సూచన మేరకు ఈ క్రింది బహిరంగ ప్రకటణ జారీ చేస్తున్నాము. ఈ దిగువ పొందుపరుస్తున్న ఇంటి నెం. 6-227/9, సర్వే నెం. 7/ఈ నందు గల ఇంటి స్థలము మరియు అందులోని నిర్మాణము నా క్లయింట్స్‌లకు సంబంధించినది. ఇట్టి స్థలముపై ఈ దిగువ వారితో నక్రికంటి స్వామి, తండ్రి. కోటయ్య, R/o. పులిపలుపుల గ్రామం, మునుగోడు మండలం మరియు యశబోయిన నాగమణి, భర్త. లింగయ్య, యశబోయిన సంపూర్ణ, తండ్రి. లింగయ్య, యశబోయిన సంతోష్, తండ్రి. లింగయ్య, పంతంగి శ్రీవాణి, తండ్రి. లేట్ నర్సింహ్మా, పంతంగి భారతి, తండ్రి. నర్సింహ్మాలకు నా యొక్క క్లయింట్‌లకు టైటిల్ వివాదం నెలకొని యున్నది.

నా యొక్క క్లయింట్‌లు పై వ్యక్తులపై ఈ క్రింది ఆస్తిపై సివిల్ దావ వేసియున్నారు. O.S. No. 499/2019, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నల్లగొండ నందు దావ పెండింగ్‌లో ఉన్నది. ఈ ప్రకటన వెలువడిన నాటి నుండి, ఈ దిగువ ఆస్తిని ఎవ్వరు కొనకూడదు అని హెచ్చరిస్తున్నాము. కొనుగోలు చేసినచో కోర్టులో జరిగే తీర్పులకు మీరే బాధ్యత వహించగలరు. ఈ క్రింది ఆస్తిని ప్రైవేట్ వ్యక్తులు, బ్యాంక్‌లు, ఫైనాన్స్ సంస్థలు గాని ఎలాంటి లావాదేవీలు జరుపరాదు. జరిపినచో వారే బాధ్యులగుదురు. కోర్టుయందు జరిగే తీర్పులకు మీరే బాధ్యత వహించగలరు.

ఆస్తి షెడ్యూల్

ఇంటి నెం. 6-227/9, సర్వే నెంబర్. 7/ఈ, మునుగోడు గ్రా॥ & మం॥, నల్లగొండ జిల్లా. **తూర్పు** : కె. వెంకట నర్సింహ్మారెడ్డి భూమి ప్రస్తుతం కె. లింగయ్య షాప్, **పడమర** : బెల్లి దానయ్య, **ఉత్తరం** : చౌటుప్పల్ నుండి నల్లగొండ రోడ్, **దక్షిణం** : రోడ్డు.

తేది. 12-08-2023, స్థలం : నల్లగొండ.

ఇట్లు
జి. మోహన్, జి.ఎన్.ఎస్.ప్రసాద్
న్యాయవాదులు, నల్లగొండ.సెల్: 9440102129

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం, దేవరకొండ
ఓ.యస్. నెం. 318/2023

దిగువ వారి మధ్య
1.అందుగుల కళమ్మ భర్త కీ॥శే॥ లక్షయ్య
2.అందుగుల అశోక్ తండ్రి కీ॥శే॥ లక్షయ్య
3.అందుగుల అనిత తండ్రి కీ॥శే॥ లక్షయ్య (మైనర్) ఆమే సంరక్షకురాలు అందుగుల కళమ్మ
.....వాదులు

మరియు
1.సంబంధితులందరికి
2.వంగూరి రాములమ్మ తండ్రి: మల్లయ్య, భర్త: శాయన్న
3.తహశీల్దార్, గుర్రంపోడ్ మండలం
.....ప్రతివాదులు

టూ/సంబంధితులందరికి

పై వాదుల యొక్క భర్త మరియు తండ్రి అయిన అందుగుల లక్షయ్య తండ్రి: సాయన్న గారు మరణించినందున అతనికి వాదులైన వారు మాత్రమే మొదటి శ్రేణి వారసులుగా ఉన్నారని డిక్లేర్ చేయగలరని కోరుతూ వారసత్వ ధృవీకరణ పత్రము కొరకు పై కోర్టు వారి ఎదుట దావా వేసి ఉన్నారు. కావున ఎవ్వరికైనా ఏమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే పై కోర్టు వారి ఎదుట తేది: 24-08-2023 రోజున ఉదయం: 10:30 ని॥లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో కోర్టు వారి చట్ట ప్రకారం తీర్పు చెప్పగలరు.

//కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
మహ్మద్ శౌకత్ అలీ,
అడ్వకేట్, దేవరకొండ
సెల్ నెం: 9440888683

మహారాజశ్రీ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం, దేవరకొండ
ఓ.యస్. నెం. 321/2023

దిగువ వారి మధ్య
సల్వాది వెంకటేశ్వర్లు తండ్రి కీ॥శే॥ పెద్ద మారయ్య, నివాసము: పాల్వాయి గ్రామము, గుర్రంపోడ్ మండలం, నల్లగొండ జిల్లా. .....వాది

మరియు
1.సంబంధితులందరికి
2.జిల్లా కలెక్టర్, నల్లగొండ
3.తహశీల్దార్, గుర్రంపోడ్ మండలం
.....ప్రతివాదులు

టూ/సంబంధితులందరికి

పై వాది యొక్క చిన్నమ్మ అయిన సలువాది రాములమ్మ భర్త: చిన్న మారయ్య మరణించినందున ఆమెకు వాది అయిన సల్వాది వెంకటేశ్వర్లు మాత్రమే రెండవ శ్రేణి వారసుడుగా ఉన్నారని డిక్లేర్ చేయగలరని కోరుతూ వారసత్వ ధృవీకరణ పత్రము కొరకు పై కోర్టు వాది ఎదుట దావా వేసి ఉన్నారు. కావున ఎవ్వరికైనా ఏమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే పై కోర్టు వారి ఎదుట తేది: 24-08-2023 రోజున ఉదయం: 10:30 ని॥లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో కోర్టు వారి చట్ట ప్రకారం తీర్పు చెప్పగలరు.

//కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
మహ్మద్ శౌకత్ అలీ,
అడ్వకేట్, దేవరకొండ
సెల్ నెం: 9440888683

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE (SPL. MOBILE) AT : NALGONDA
O.S NO: 27 OF 2022

Between
M/S ICICI BANK Limited
.....Plaintiff

And
Devireddy Srinivas Reddy
.....Defendants

To,
D2. Devireddy Janakamma, Aged: Major, Occu: Agriculture, Tippalammagudem (V), Thipparthi (M), Nalgonda(D)

Please take Notice that the above OS No. 27 of 2022 is stand posted to 14-08-2023 at 10:30 AM for your appearance. you are here by directed by the Honble court to appear before th said court on the date and time mentioned above.If you fail to appear, then the matter will be heard in your absence.

//BY ORDER OF THE COURT//

B.Praveen Kumar
M.Vamshi Krishna
Advocates
9618131713, 9849723023

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Mallapur Branch, Medchal-Malkajgiri District, is dealing with financing business. In the course of business, **Sri Eerapaka Srinu, S/o. Rajaiah, aged about 32 years, Occupation: Driver, R/o. H.No.3-80, Kanchanapalle Village, Valigonda Mandal, Yadadri-Bhuvanagiri District,** has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property

SCHEDUE OF PROPERTY:-

All that the Grampanchayat Door No.2-20, Gramakantam, constructed with brick walls RCC Roof plinth area 693 square feet, total (including built up and open place), admeasuring an area of 211 square yards Situated at Kanchanapalle Village and Grampanchayath, Valigonda Mandal, SRO: Ramannapet, Yadadri-Bhuvanagiri District and bounded by:- **North** : House of Chityala Jahangeer, **South** : C.C. Road, **East** : House of Vemula Swamy, **West**: C.C. Road, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE
HYDERABAD.
Mobile No.9963874156

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Mallapur Branch, Medchal-Malkajgiri District, is dealing with financing business. In the course of business, **Sri Anugula Narsimha, S/o. Sathaiah, aged about 42 years, Occupation: Agriculture, R/o. H.no.2-30, Vemulakonda Village, Valigonda Mandal, Yadadri-Bhuvanagiri District,** has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property

SCHEDUE OF PROPERTY:-

All that the Residential House bearing Grampanchayat No.2-30, Assessment No.165, Constructed with brick walls and RCC Roof built up area 650 square feet, total area (including built up and open place), admeasuring an area of 520 square yards or its equivalent to 434.72 square meters, Situated at Vemulakonda Village and Grampanchayat, Valigonda Mandal, SRO: Ramannapet, Yadadri-Bhuvanagiri District and bounded by:- **North** : C.C. Road & House of Akula Krishna Murthy, **South**: House of Ganneboina Ramesh, **East** : House of Anugula Ilaiah, **West**: House of Ganneboina Maraiah and C.C. Road, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE
HYDERABAD.
Mobile No.9963874156

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Mallapur Branch, Medchal-Malkajgiri District, is dealing with financing business. In the course of business, **Smt. Banoth Rani, W/o. Hari, aged about 35 years, Occupation: Housewife, R/o. H.No.4-223/4, Indira Colony, Gundlapally Village, Yadagirigutta Mandal,, R/o. H.no.2-30, Vemulakonda Village, Valigonda Mandal, Yadadri-Bhuvanagiri District**, has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property

SCHEDUE OF PROPERTY:-

All that the House bearing No.4-223/4, vide PTIN No.1259101503, admeasuring an area of 100 square yards or its equivalent to 83.6 square meters, with RCC Roof plinth area 264 square feet, Situated at Block No.4, Gundlapally Village, now under Yadagirigutta Municipality, Yadagirigutta Mandal and SRO, Yadadri-Bhuvanagiri District and bounded by:- **North**: YTDA Land (Gutta), **South**: 20" Wide Road, **East** : House of Bandari Salamma, **West** : House of Kalva Manjula, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE
HYDERABAD.
Mobile No.9963874156

PUBLIC NOTICE

The general public are hereby informed that **Smt. Bolleddu Meeramma W/o Biksham**, has approached M/s Shriram Finance Ltd, Shalibanda Branch, Hyderabad, for depositing his title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to **Smt. Bolleddu Meeramma W/o Biksham**,and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that part and parcel of open space Bit No's. 1 & 2 total admeasuring an area of 242 Sq.Yds equivalent to 202.33 Sq.Mtrs in Sy.No.155/A situated at Mangapally Village, Nakrekal Mandal, Nalgonda District, Telangana state and Bounded as Follows:

Boundaries for Open space Bit No-1admeasuring 212 Sq.yds
NORTH : 18"ft wide Road
SOUTH : Open place of Boska Yesu, **EAST** : 16"ft Wide Road
WEST : House of Gadari Ramachandru

Boundaries for Open space Bit No-2 admeasuring 30 Sq.yds
NORTH : Open place of Gaydari Upender, **SOUTH** : Open place of Bichupally Prakash Rao
EAST : Open place of Bichupally Prakash Rao
WEST : 16"ft wide Road.

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

రోడ్డు మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

నవతెలంగాణ-చండూరు

గట్టుపల మండల పరిధిలోని తేరటుపల్లి, నామాపురం రోడ్డు అధ్వానంగా తయారైందని, ఈ రోడ్డు మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సీపీఐ(ఎం) గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రోడ్డు వెంట నడవాలంటే వాహనదారులు, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్మగూడెం, శేరిగూడెం రోడ్డు గుంతల మయంగా మారిందని పేర్కొన్నారు. ఈ రోడ్డు విషయంలో ఎమ్మెల్యే చొరవ తీసుకొని తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలనిడిమాండ్ చేశారు.

'గృహలక్ష్మీ' గడువు పొడిగించాలి

తిరుమలగిరిసాగర్ : గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తుల స్వీకరణ మూడు రోజులలోపే ఆపివేయడం సమంజసం కాదని, ఆగస్టు 20 వరకు దరఖాస్తుల స్వీకరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ యాదగిరికి గృహలక్ష్మీ లబ్దిదారుల అభ్యర్థులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆగస్టు 20వ తేదీ వరకు లబ్దిదారులకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఎమ్మార్వో ఆఫీసుల ముందు లబ్దిదారులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, సీపీఐ(ఎం) నాయకులు రమావత్ స్వామి నాయక్, కుర్ర కిసాన్ నాయక్, చందు సాయి, విమల ద్వాలి భాయ్, రమేష్, సురేష్, నాగ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరికి మూడు హాస్టళ్ల నిర్వహణ ఎలాసాధ్యం?

- **కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున**

నవతెలంగాణ-చిట్యాల



జిల్లాలో ఒక వార్డెన్‌కు మూడు హాస్టళ్ల నిర్వహణ ఎలా సాధ్యమవుతుందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రశ్నించారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గల సంక్షేమ హాస్టల్‌ను ఆయన కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్‌తో కలిసి శుక్రవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి అక్కడి సమస్యలపై సర్వే నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. జిల్లాలో 61ఎస్సీ సంక్షేమ హాస్టల్స్ ఉంటే 23 మంది ఉన్నారని, 41 ఎస్టీ సంక్షేమ హాస్టల్స్ ఉంటే 28 మంది ఉన్నారని, బీసీ 42 హాస్టల్స్ ఉంటే 24 మంది వార్డెన్లు మాత్రమే ఉన్నారని తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టులన్నీ వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టలల్లో ఉన్న సమస్యలని పరిష్కరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సర్వేలు పూర్తయిన తర్వాత కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు అయితరాజు నరసింహ, బెలిజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవాలి

- **డెంగ్యూ కిట్లను అందుబాటులో ఉంచాలి**
- **జిల్లా కలెక్టర్ కర్ణన్**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలో మహిళలు, పిల్లలలో రక్తహీనత, పౌష్టికాహార లోపాలను నివారించి ఆరోగ్యంగా ఉంచేందుకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్‌లో వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని పీహెచ్సి డాక్టర్లు, యూపీహెచ్‌సీ డాక్టర్లు, అంగన్వాడి సూపర్వైజర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్య మహిళా కార్యక్రమంపై



స్పెషల్ ఫోకస్ పెట్టాలన్నారు. అందుకోసం మొదటగా జిల్లాలోని మహిళా స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లాలోని మహిళా అధికారులు, జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి, స్వయం సహాయక సంఘాల మహిళలకు చికిత్సలో భాగంగా అన్ని రకాల టెస్టులను చేయాలని ఆదేశించారు. అందు కోసం డీఎం అండ్ హెచ్ఓ, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారి తగిన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా అన్ని ఆరోగ్య కేంద్రాలలో రాపిడ్ కిట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్యశాఖ శాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ మాత్య, మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారిణీ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు జిల్లా కమిటీకి అందజేత

నవతెలంగాణ-మునుగోడు



ఇటీవల కురిసిన తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు అండగా ఉండేందుకు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గత నాలుగు రోజుల క్రితం నుండి మునుగోడు మండల కేంద్రంలో విరాళా సేకరణ చేపట్టారు. జమైన రూ.11,504లను శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలంకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉండాలనేది ఎర్రజెండా లక్ష్యం అన్నారు. నష్టపోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు యాసరాణి శ్రీను, వేముల లింగస్వామి, సాగర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2023 - 24కు సంబంధించి విదేశాల్లో విద్యను అభ్యసించుటకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని సాంఘిక సంక్షేమశాఖ డీడీ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి సెప్టెంబర్ 30 వరకు telanganaepass. cgg. gov. in వెబ్‌సైట్ ద్వారా అర్హులైన ఎస్సీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

గ్రామాలాభివృద్ధే లక్ష్యం

- **జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి,**
- **ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గ్రామాలాభివృద్ధి లక్ష్యమని జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని ఏనుగులదొరి గ్రామంలో రూ.10 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ముందు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే



మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, గ్రామ సర్పంచ్ మహేశ్వరం సతీష్, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ పాల మోహన్, పంచాయతీ కార్యదర్శి వేముల అంజలి, నాయకులు శోభన్ బాబు, పాటి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్‌ల పరిశీలన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని గోపాలపల్లి ,ఏనుగుల దొరి గ్రామాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్లను లోకల్ బాడీ అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ శుక్రవారం పరిశీలించారు. అదేవిధంగా బీఎల్ఓలకు ఓటర్ల జాబితా మొబైల్ యాప్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్తీక్, ఎంపీడీవో యాదగిరి, ఏఈ పీఆర్ మోహన్, తరుణ్, గోపలాయపల్లి సర్పంచ్ గోసుల భద్రాచలం, ఏనుగుల దొరి సర్పంచ్ మహేశ్వరం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా



నార్కట్‌పల్లి

చిట్యాల మండలానికి వచ్చారు. మండల స్థాయి అధికారులతో కలిసి ఆరెగూడెం, బోయగుబ్బ గ్రామాలను సందర్శించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అక్కడి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అధికారులతో మాట్లాడారు. ఆయన వెంట తహశీల్దార్ దశరథ నాయక్, ఎంపీడీఓ లాజర్, ఇతర అధికారులు ఉన్నారు.

కండ్ల కలకలతో విద్యార్థుల ఇబ్బందులు

నవతెలంగాణ-హాలియా



విద్యార్థులు కండ్ల కలకలతో ఇబ్బందులు పడుతున్నారని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను తెలిపారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో సర్వేలు నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం హాలియాలో ఆయన సర్వే నిర్వహించి మాట్లాడారు. వార్డెన్‌లు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్లను పైఅధికారులు సందర్శించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షులు జీవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

'దోమల బెడదను నివారించాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలో పారిశుద్యాన్ని మెరుగుపరిచి దోమల బెడదను నివారించాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి కోరారు. శుక్రవారం స్థానికంగా సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్లో అడపాదడప వర్షాలు పడుతుండడం వల్ల పారిశుద్యం అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు, డ్రైయినేజీ, మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం వల్ల దోమల వ్యాప్తి పెరుగుతుందని చెప్పారు. రాత్రి వేళలో అధికంగా కరెంటు కోతలు పెడుతుండడంతో పట్టణ ప్రజలు నిద్రాహారాలు మాని జాగారం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకపక్క కరెంటు కోతలు, ఉక్కపోత, మరోపక్క దోమల బెడదతో ప్రజలు అల్లాడిపోతున్నారని చెప్పారు. కరెంటు కోతలను నివారించి పారిశుద్యం మెరుగుపరిచి దోమల బెడదను అరికట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు బొంగరాల వెంకటయ్య, ఎండీ.బాషా, జక్కుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కళాశాల భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి

- **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్**

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరారు. పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులను దృష్టిలో వుంచుకొని భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆమరణ దీక్షలకు విద్యార్థులతో



కలిసి చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ పేద మధ్య తరగతి విద్యార్థులకు అందించే స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కోర్ర సైదానాయక్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వదూద్ మూడవత్ జగన్, వీరన్న, తరుణ్, సమ్మద్, న్యూమాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

వరద నీటి కాల్వ పనులను పూర్తి చేయాలి

- **మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణచారి**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వరద నీటి కాల్వ పనులు త్వరగా పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణచారి సంబంధిత సిబ్బందికి సూచించారు. శుక్రవారం 32 వ వార్డులోని రాఖీల్స్ కాలనీలో రెండు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వరద నీటి కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత కాంట్రాక్టర్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం బీట్ మార్కెట్లో గల ఇంటిగ్రేటెడ్ వైస్ నాన్ వెజ్ మార్కెట్ కన్స్ట్రక్షన్ పనులు త్వరగా పూర్తిచేసి సెప్టెంబర్ వరకు కంప్లీట్ చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, ఇంజనీర్లను ఆదేశించారు. అనంతరం హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా వార్డ్ నెంబర్ 48 లో గల చింతల పార్క్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొక్కలను రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, మున్సిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఏసీపీ నాగిరెడ్డి, మున్సిపాలిటీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్, మున్సిపాలిటీ అసిస్టెంట్ ఇంజనీర్ దిలీప్, శానిటరి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, నాగరాజ్, హరితహారం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆదాయానికి పశు పోషణ ప్రధానం

- **రాష్టంలో మిర్యాలగూడలోనే ప్రారంభం**
- **విజయ డైరీ చైర్మన్ సోమా భరత్ కుమార్**

నవతెలంగాణ-దామరచర్ల

వ్యవసాయంపై ఆధారపడే రైతులకు మరింత ఆదాయం పెంచేందుకు పశుపోషణ ప్రధానమైనదని విజయా డైరీ చైర్మెన్ సోమ భరత్‌కుమార్ అన్నారు. శుక్రవారం దామచర్ల మండల కేంద్రంలోని లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాలులో పాడి రైతులకు విజయా డైరీ, ఎస్‌బీఐ బ్యాంకు ఆధ్వర్యంలో రుణాలు ఇచ్చేందుకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయా డైరీ చైర్మెన్ మాట్లాడుతూ పాడి రైతులకు పంట పండిస్తేనే ఆదాయం వస్తుందన్నారు. అదే వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమలు స్థాపించి ఆదాయం పెంచుకోవాలన్నారు. రైతులను బలోపేతం చేసేందుకు ఎస్బిఐ, విజయ డైరీ సంయుక్తంగా ముందుకు సాగుతూ రైతులకు అండగా మహిళలు



నిలబడేలా చేస్తూన్నామన్నారు. మహిళలు ఈ రంగంలో రాణించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో మొట్టమొదటగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఎస్బిఐ బ్యాంక్ వారు ఏ హామీ లేకుండా పోషణకులోను మంజూరు చేస్తారన్నారు. పశు సంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, విజయ డైరీ ఎండీ.అథర్ సిన్హా మాట్లాడుతూ, పశు పోషణలో భాగంగా మహిళల ద్వారా పాల సేకరణ చేస్తామన్నారు. అందులో భాగంగా విజయ డైరీ ఆఫీస్, వెటర్నరీ చికిత్స కేంద్రం ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లబోతు భాస్కరరావు మాట్లాడుతూ మహిళలు తమ కాళ్ళ మీద నిలబడడానికి ఈ పశు పోషణ పథకం ఉపయోగపడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ మాట్లాడుతూ, విజయ డైరీ, ఎస్బిఐ వారు పశు పోషణకు రుణాలు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. తాను కరీంనగర్‌లో పనిచేసినప్పుడు దళిత బంధు కింద గేదెల యూనిట్లను ఎంపిక చేయగా, హర్యానా నుండి గేదెలను లబ్ధిదారులు తెచ్చుకున్నారని, ఆ యూనిట్ల ద్వారా కరీంనగర్ ప్రాంతంలో పాల ఉత్పత్తి పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జేడీ యాదగిరి, విజయ డైరీ డీడీ, ఎస్బిఐ సీనియర్ ఆఫీసర్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి

నవతెలంగాణ-నకిరేకల్



చేనేత కార్మికుల సంక్షేమానికి, ఉపాధి కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్లో చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత, జౌళి రంగానికి ఏ ప్రభుత్వం కేటాయించిన విధంగా 2016 -17 నుండి ప్రతి సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం 120 కోట్ల చొప్పున ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ వస్తుందన్నారు. అప్పుల ఊబితో ఆత్మహత్యల పాలవుతున్న చేనేత కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం వారికి రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారనే లక్ష్యం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రమాదాల నివారనే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని ట్రాఫిక్ సీఐ డానియల్ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 10 మందిని శుక్రవారం కోర్టులో హాజరుపరచగా ఒక్కరికి రెండు రోజులు, మరొకరికి మూడు రోజుల జైలు, జరిమానా మిగిలిన 8 మంది వ్యక్తులకు జరిమానా విధించారని వివరించారు. మొత్తం 10 మందికిగాను 13,500 రూపాయల జరిమాన విధించారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐతో పాటు, ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

రైల్వేలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైస్ మిల్లర్లు తమ వ్యాపార అభివృద్ధికి రైల్వేలను సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కుమార్ తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో బిజినెస్ డెవలప్మెంట్ అనే అంశంపై రైల్వే అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. రోడ్డు రవాణా కంటే రైలు గూడ్స్‌లో బియ్యం, దాన్యం ఇతర సరుకులు రవాణా చేయడం వల్ల డబ్బు, సమయం ఆదా అవుతుందని చెప్పారు. తిప్పర్తి సమీపంలో ప్రయివేట్ లాజిస్టిక్ గోదాం అభ్యర్థన మేరకు కార్గో టెర్మినల్ ఏర్పాటు చేశామని, అభ్యర్థన వస్తే ఎక్కడైనా సాధ్యాసాధ్యలను పరిశీలించి ఏర్పాటు చేస్తామని తెలిపారు. అ టెర్మినల్ వల్ల సంవత్సరానికి 15కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. అదే విధంగా సకాలంలో ర్యాకులు ఏర్పాటు చేయాలని మిల్లర్లు కోరగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సదసులో రైల్వేస్ ఏఓఎం పూర్ణచందర్‌రావు, అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, లయన్ ఎంజెఎఫ్ కర్నాటి రమేష్, స్థానిక అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బీ.వెంకటరమణచౌదరి, గుడిపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

టాప్రా ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో యూటీఎఫ్ భవన్‌లో శుక్రవారం మాక్సి విజన్ మహాలక్ష్మి కంటి ఆస్పత్రి వనస్థలిపురం హైదరాబాద్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులు కంటి పరీక్షలు చేయించుకోగా వారిలో కొందరికి కాటరాక్ట్ ఆపరేషన్‌కు ఎంపిక చేసిన వారికి కంటి శస్త్ర చికిత్స నిపుణులు హైదరాబాద్‌లోని మాక్సివిజన్ మహాలక్ష్మి ఆసుపత్రి వనస్థలిపురంలో ఉచితంగా ఆపరేషన్ చేయనున్నారు. అంతేకాకుండా నల్లగొండకు పంపించటానికి ఉచిత రవాణా సౌకర్యం కల్పించటానికి అంగీకరించారని టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యామ్ సుందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అబ్దుల్ ఖాదర్, నల్లగొండ డివిజన్ గౌరవాధ్యక్షులు గుండాల బిక్షమయ్య పాల్గొన్నారు.

గొల్లకురుమల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-చండూర్



యాదవ, కురుమల ఆర్థిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశంలు తెలిపారు. శుక్రవారం గట్టుప్పల మండలంలోని తేరాట్ పల్లిలో గొర్రెలను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పథకాన్ని సద్విని చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం, ఎంపీటీసీ గొరిగే సత్తయ్య, మాజీ సర్పంచ్ శ్రీశైలం, బిక్షం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కంటి చూపు, వినికిడి పరీక్షలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలో శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్ సహకారంతో జాతీయ శ్రవణ, భాషణ వికలాంగుల సంస్థ వారిచే మీర్ పేటకు చెందిన లైన్స్ క్లబ్ వారు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో 130 మందికి కంటి చూపు, వినికిడి పరీక్షలు నిర్వహించారు. పది మందికి సర్పంచ్ స్వంత డబ్బులతో కంటి అద్దాలు కోనుగోలు చేసి అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీదేవి, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ఇచ్చిన స్థలాల్లోనే ఇండ్లు కట్టించండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గత ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాలలోనే తమకు గృహలక్ష్మి పథకం వర్తింప చేయాలని డీవైఎఫ్ఐ మండల మాజీ అధ్యక్షుడు ఎర్రబెల్లి నాగేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు జూలకంటి రంగారెడ్డి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తమ గ్రామంలో ఇంటి జాగలు పంచి పట్టాలు ఇచ్చారని, అప్పట్లో ఇంది రమ్మ ఇండ్ల కింద కొంత మంది కట్టుకున్నారని గుర్తుచేశారు. మరికొంత మంది బేస్మెంట్ దర్వజల వరకు లేపగ వారికి బిల్లులు కూడా రాకపోవడంతో అలాగే వదిలేసిఈ ప్రభుత్వం రాగానే పట్టాలు కాన్సిల్ చేసి డబుల్ బెడ్ రూం ఇల్లులు కడుతమని స్థలాలు మొత్తం రెవిన్యూ పరిధికి తీసుకుందని పేర్కొన్నారు. ఇరవై ఇళ్లులు నిర్మించి అవి శిథిలమౌతున్న కూడా ఇప్పడి వరకు ఏవ్వరకు ఇవ్వకుండ అలాగే ఉంచారని, కనీసం ఇప్పుడైనా ఆ ఇళు లు పంచి గతంలో ఎవరికైతే స్థలాలు ఇచ్చారో ఆ స్థలాల్లోనే ఇండ్లు లేని నీర పేదలకు గృహలక్ష్మి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.








ఎకనామిక్స్‌ఫోరం విద్యార్థులకు ర్యాంకులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం నేతృత్వంలో నడుస్తున్న ఎకనామిక్స్ ఫోరం విద్యార్థులు గురువారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాల ఉపాధ్యాయ రిక్రూట్మెంట్ ఫలితాలలో రాష్ట్ర మొదటి, రెండవ, మూడవ ర్యాంకులు సాధించారు. ఎకనామిక్స్ ఫోరం విద్యార్థిని పీ.సునీత రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించగా, టీ.సవిత రెండవ ర్యాంకు, వేముల స్వప్న మూడవ ర్యాంకు సాధించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి మొదటి మూడు ర్యాంకులు సాధించడం పట్ల ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్, ఎకనామిక్స్ ఫోరం నల్లగొండ జిల్లా అధ్యక్షులు అక్కనపల్లి మీనయ్య హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

కార్గిల్ యుద్ధ వీరునికి సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవాల్లో భాగంగా అమరవీరుల జ్ఞాపకార్థం 'నా మట్టి.. నా దేశం'(మేరీ మాటి మేరా దేశ్) కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ఆగస్ట్ 9 నుంచి 15 వరకు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షమయ్య అధ్యక్షతన 1999 లో పాకిస్థాన్‌తో జరిగిన కార్గిల్ యుద్ధంలో, బాంబే పెలుళ్ళలో వీరోచితంగా పోరాడిన డీ.సుధాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడారు. అనంతరం సుధాకర్‌తో మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో ఐక్యు ఏసీ కో ఆర్డినేటర్ ఈ.రామిరెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ టీ.వెంకట రమణ, హరిత హారం కన్వీనర్ ఆర్.స్వప్న, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టూ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

15న జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 8.15 గంటలకు మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని కోరారు.

చురుకుగా ఇంటింటికి కాంగ్రెస్

నవతెలంగాణ-నకిరేకల్

టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రం పంపిణీ కార్యక్రమం చురుకుగా కొనసాగుతుంది. శుక్రవారం పట్టణంలోని రహమతు నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మహ్మద్ సర్వర్ మియా, యండి యూసుఫ్, అబ్దుల్ మజీద్, ధనమ్మ, వంటేపాక సతీష్, న్వంటెపాక ప్రసాద్, చనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్‌గౌడ్, దైద సురేష్, సాయి, ముషం రమేష్, జానీ, గిరి, నల్గొండ మహేష్, సాయి, పందిరి సతీష్ పాల్గొన్నారు.

కరెంట్ కోతలు నివారించాలి

- **బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జున్**

నవతెలంగాణ-మిర్యాలగూడ

కరెంటు కోతలను నివారించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రాజీవ్ భవన్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో గత మూడు రోజుల నుంచి త్రీ ఫేసు, సింగల్ ఫేస్ కరెంటు లేక రైతులు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాత్రి వేళలో కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పొలాలకు కరెంటు లేకపోవడంతో నారుమడులు ఎండిపోతున్నాయని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమకాల కింద నార్ మడులు ఎండిపోతున్నాయని, సాగు నీళ్ల విడుదల చేసి రైతులని ఆదుకోవాలని కోరారు. రైతులకు పూర్తిగా రుణమాఫీ తక్షణమే ఇవ్వాలని, లేనిపక్షంలో బ్యాంకుల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్, సర్పంచి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పేరెల్లి నగేష్, భారీ, పాండు, వీటి, నాగరాజు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు ఉదయం 11 గంటలకు ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

నవతెలంగాణ
సూర్యాపేట
3
శనివారం 12 ఆగస్టు 2023

సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం రెండవవార్డులో సీసీరోడ్డు నిర్మాణపనులను శుక్రవారం మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హనుమంతు, నాయకులు కేఓడి రమేశ్‌రెడ్డి, పయ్యంలా వెంకన్న, గోపాల్, రాజిరెడ్డి, సత్తిరెడ్డి, శ్రీశైలం, కృష్ణ, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల తహసీల్దార్‌గా సురిగి సైదులు

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల మండల తహసీల్దార్‌గా సురిగి. సైదులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.గతంలో ఈయన నల్లగొండ జిల్లాలోని గుర్రంపోడు,పెదవూర మండలాల తహసీల్దార్‌గా పని చేశారు.ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ సరిత బదిలీపై చిలుకూరు వెళ్లారు.

ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో హరితహారం

నవతెలంగాణ-నేరేడుచర్ల



పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాలలో ఎన్ఎస్-ఎస్ యూనిట్ సభ్యులు శుక్రవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు.జాతీయ మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15 వరకు నిర్వహిస్తున్న మేరీ మట్టి మేర దేశ్ కార్యక్రమాలలో భాగంగా ఈ హరితహారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ హరితహారంతోనే ప్రకృతి మనుగడ సాగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీధర్, సతీష్, ఆంజనేయులు, శ్రీనివాసచారి, లింగారెడ్డి, నగేశ్, సిబ్బంది నాగమణి పాల్గొన్నారు.

బీపీ, షుగర్ ఉన్న వారు క్రమం తప్పకుండా మందులు వాడాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

బీపీ,షుగర్ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలని డిప్యూటీ డీహెచ్ఎంఓ హర్షవర్ధన్ అన్నారు.శుక్రవారం ఆత్మకూర్ఎస్ పీహెచ్‌సీని ఆయన పరిశీలించి మాట్లాడారు.గతంలో బీపీ, షుగర్ ఉన్న వారు రెండు రకాల మాత్రలు వాడాల్సి వచ్చినప్పుడు ఆ మాత్రం వేర్వేరుగా ఉండేవన్నారు.కానీ తెలంగాణ ప్రభుత్వంలో కాంబినేషన్ డ్రగ్స్ (అంటే రెండు మాత్రలు కలిపి ఒక మాత్రగా) ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.అనంతరం రికార్డులు పరిశీలించారు. గ్రామంలోని షుగర్ వ్యాధిగ్రస్తులతో మాట్లాడి మందులు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి కల్యాణ్‌చక్రవర్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజ్‌కుమార్, డాక్టర్ వీరేందర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు భూతరాజు సైదులు, సాంబశివరావు,రమాదేవి పాల్గొన్నారు.



హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-సూర్యాపేట



సంక్షేమహాస్టళ్లకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే సొంత భవనాలు నిర్మించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థుల సమస్యలపై శుక్రవారం స్థానిక కస్తూరి బజారులో ఎస్సీ ఏ-2,బీ-2 హాస్టల్‌లో సర్వే నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని హాస్టళ్లకు సొంత భవనాలు లేక అరకొర వసతులతో విద్యార్థుల సంఖ్య కనుగుణంగా బాత్రూంలు టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.హాస్టల్‌లో వసతులు కల్పించాలని ఫ్యాన్లు, మంచినీరు, టాయిలెట్స్ నిర్వహణ మరమ్మతుల కోసం నిధులు కేటాయించాలని కోరారు.కండ్ల కలకతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టేకుల సుధాకర్, నాయకులు ముఖేష్, సాయికుమార్, రవి, నాగరాజు పాల్గొన్నారు.

చిల్పకుంట్లలో కార్డన్‌సెర్చ్

నవతెలంగాణ-నూతనకల్



మండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో శుక్రవారం కార్డన్‌సెర్చ్ సీఐ బ్రహ్మమురారి, ఎస్సై సీహెచ్.నరేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.సరైన పత్రాలు లేని 39 బైకులు,4 ఆటోలను మొత్తం 43 వెహికల్స్‌ను సీజ్ చేశారు.అనంతరం సైబర్‌నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మద్దిరాల ఎస్సై రవీందర్‌నాయక్, ఏఆర్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో నిరంతర విద్యుత్ సరఫరా

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో నిరంతర విద్యుత్, మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా, ప్రతి వార్డులో సీసీరోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు మంత్రి జగదీశ్‌రెడ్డి సారథ్యంలో జరుగుతున్నాయని ఎస్ ఫౌండేషన్ చైర్మెన్,మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీత జగదీశ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక 24 వ వార్డులో వార్డు కౌన్సిలర్ బత్తులలక్ష్మి జానియాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కోలాటం మహిళలకు ఆమె చీరలను పంపిణీ చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బత్తుల జానియాదవ్, వార్డు అధ్యక్షులు జానిపాషా, బండారు లక్ష్మయ్య, పరమేష్, సైదాహుస్సేన్, ఉపేందర్, నాగరాజు, జానిమియా, నాగమణి, రామ లక్ష్మమ్మ, యశోద, రేణుక తదితరులు పాల్గొన్నారు.



బీసీలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్రవ్యాప్తంగా బీసీబంధ, గృహలక్ష్మి పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం విధానాల మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీసీ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు అంబటి మహేష్‌గౌడ్ అన్నారు.శుక్రవారం ఆయన తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ సామాన్య ప్రజలు మీసేవ సెంటర్లు, తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణితో దరఖాస్తుదారుడు గందరగోళానికి గురిచేస్తుందన్నారు. సరైన విధి విధానాలను నిర్ణయించడంలో దరఖాస్తుదారుడు ఎటువంటి ఆధారితపత్రాలను జత చేయాలో తెలియజేయకుండా కొన్నేండ్లుగా రాష్ట్రంలో రేషన్‌కార్డులు ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వనమోదు

నవతెలంగాణ-తిరుమలగిరి



టీఎస్‌యూటీఎఫ్ తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జెడ్పీహెచ్ఎష్ తిరుమలగిరి, సీపీఎస్ తిరుమలగిరి బీసీకాలనీ, తిరుమలగిరి ఎస్సీకాలనీ, తిరుమలగిరి, నందపురం తాటిపాముల, తెలంగాణ మోడల్ స్కూల్ అనంతారం, తెలంగాణ మోడల్ స్కూల్‌లో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షులు క్రాంతికుమార్, మండల ఉపాధ్యక్షులు జి. వీరునాయక్, జిల్లా నాయకులు ఎల్ మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులు జానయ్య, సోమసుందర్, వీఎల్ఎన్.చారి, మధు, లింగయ్య, రజిని, కవిత, హేమలత, రాధ తదితరులు పాల్గొన్నారు.

వాగ్దానాలు విస్మరించిన సీఎంను సాగనంపుదాం

నవతెలంగాణ-కోదాడరూరల్

వాగ్దానాలు మరిచిన ముఖ్యమంత్రిని సాగనంపుదామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం పట్టణంలోని ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన రెండవ ఏఎన్ఎం ల ఆధ్వర్యంలో రంగా థియేటర్ చౌరస్తాలో మానవహారం, రాస్తారోకో నిర్వహించి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు, ఏఎన్ఎం నాయకురాలు రాధా, అనిత, సరిత, రూప, గోపమ్మ నిర్మల, పద్మ, నర్సమ్మ, నీరజ పాల్గొన్నారు.



సూర్యాపేటలో..

అర్వపల్లి :మండలకేంద్రంలోని జనగాం-సూర్యాపేట రహదారిపై సెకండ్ ఏఎన్ఎంలు మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజారామ్, రెండో ఏఎన్ఎం జిల్లా నాయకురాలు మేడేలక్ష్మీబాయి,ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవాధ్యక్షులు కోట రామస్వామి ఏఎన్ఎం నాయకురాలు స్వప్న రమాదేవి జయమ్మ రజిత యశోద రూప స్వాతి మాధవి వాణి శకుంతల నాగరాణి పార్వతి,నాగమ్మ, భారతి, కమల, రమా, బేబీ, రజిత, స్వాతి, తదితరులు పాల్గొన్నారు

సూర్యాపేటకలెక్టరేట్ : జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద శుక్రవారం ఏఎన్ఎంలు రెగ్యులర్ చేయాలని కోరుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తూ మానవహారం నిర్వహించారు.ఈ క్రమంలో పోలీసులు అరెస్టు చేయడాన్ని ఏఐటీయూసీ ఖండిస్తుందని ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు వి, శిరోమణి, జి, భవాని, పి, రేణుక, ఎస్,సంధ్య, జి, సువర్ణ, ఎం, జయసుధ, విజయ పల్లవి, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు తహసీల్దార్‌గా సరిత

నవతెలంగాణ-చిలుకూరు



చిలుకూరు తహసీల్దార్‌గా వి.సరిత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం నుండి బదిలీగా చిలుకూరు మండలకేంద్రానికి వచ్చినట్టు తెలిపారు.మండల ప్రజలకు నిరంతరం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు.

12న సెమినార్‌ను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

'ఉమ్మడి పౌరస్మృతి-మణిపూర్ పరిణామాలు- బీజేపీ ప్రభుత్వ విధానాలు' అనే అంశంపై ఆగస్టు 12 మధ్యాహ్నం 2:00 గంటల కు సూర్యాపేట జిల్లాకేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో జరిగే సెమినార్‌ను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం ఆత్మకూరుఎస్ మండలపరిధిలోని ఏపూరు గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఒకే దేశం, ఒకే చట్టం,ఒకే న్యాయం,ఒకే పాలసీ, ఒకే మతం అంటూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం దోపిడీ, వివక్ష, ఉన్మాదంతో కుట్రలు చేస్తుందన్నారు.సోదర భావంతో మెరుగుతున్న ప్రజల మధ్య ఉమ్మడి పౌరస్మృతి పేరుతో చీలికలు తెచ్చే కుతంత్రాలకు పూనుకుంటుందని విమర్శించారు.75 ఏండ్ల స్వాతంత్ర్య దేశంలో నేటికీ ఆర్థిక అసమానతలు అంతరించలేదన్నారు. నేటికీ సామాజిక వివక్ష తొలగ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్ఎస్ఎస్, బీజేపీ దేశంలో ఏకరూపం సాధించాలని 21వ లా కమిషన్‌ను నియమిస్తే దేశం యొక్క ఐక్యత సమగ్రతలు కాపాడాలంటే ఇప్పుడు పౌరస్మృతి అవసరం లేదని లా కమిషన్ సిఫార్సుచేసిందన్నారు.భిన్నత్వంలో ఏకత్వం అనే స్ఫూర్తితో ఉన్న ఈ దేశంలో ఎన్నో మతాలు, జాతులు, సంస్కృతులు,సంప్రదాయాలు, భాషలు, ఆచార వ్యవహారాలు ఉన్న ఈ దేశంలో కుల,మత ఘర్షణలకు తావు లేదన్నారు. లౌకిక శ్రేయో రాజ్యంలో ఎన్నికల సమయంలో ఈ పౌరస్మృతి చట్టాన్ని ముందుకు తెచ్చి ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచి బడుగు, బలహీన వర్గాల, దళిత, గిరిజనులను దోపిడీ చేసి దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే దురుద్దేశంతో బీజేపీ చేస్తుందన్నారు. ఇటీవల మణిపూర్ లో జరిగిన గిరిజన మహిళల వివస్త్రణ,గిరిజనుల ఊచకోత, హర్యానాలో మైనార్టీలపై దాడులు మనుధర్మంలో భాగమేనని అన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీజేపీప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు పూనుకుందన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి అనుసరిస్తున్న ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగ వ్యతిరేక విధానాలను మతోన్మాద చర్యలను ప్రజలంతా తిప్పి కొట్టాలని కోరారు. ఈనెల 22న జరిగే సెమినార్ కు ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ లు, ప్రజాస్వామిక లౌకికవాదులు, మేధావులు, విద్యార్థి, యువజనలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సెమినార్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, మండల కమిటీసభ్యులు సానపోయిన ఉపందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

మండలంలోని కోటపహాడ్ గ్రామం ప్రాథమిక పాఠశాలలో బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ఆర్థికసహాయంతో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎడ్ల ప్రవీణ్ 60 మంది విద్యార్థిని , విద్యార్థులకు రూ.18 వేల విలువ గల నోట్‌బుక్స్, బ్యాగ్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు.కోటపాడు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి బుర్లే మధు రూ.8 వేలు బీరువాను ఉచితంగా పాఠశాలకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కే. వెంకటేశ్వర్లు, ఏబీఎస్, సదానంద్,కోతి మల్లయ్య, పాలవరపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు చిలుక రమేష్, ఎం.రాణి,గిలకత్తులసైదులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నీరాజనాలు

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని 30 పడకల ప్రభుత్వాస్పత్రిని 100 పడకలుగా మారుస్తూ ఇటీవల ఉత్తర్వులు రావడంతో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు పట్టణ ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. నియోజకవర్గం గుండా వెళుతున్న 65 నెంబర్ జాతీయ రహదారిపై ప్రతిరోజు ఏదో ఒక రోడ్డు ప్రమాదం జరుగుతూనే ఉంటుంది.దీంతో అనేకమంది మృత్యువాత పడుతూ ఉన్నారు. మరి కొంతమంది తీవ్ర గాయాలు అయి వైద్యం సరైన సమయానికి అందక మార్గమధ్యలోనే మృతి చెందిన వారు అనేకమంది ఉన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ వైద్యులు లేకపోవడంతో అనేకమంది ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నారు ఈ తరలించే క్రమంలోనే అధికంగా రక్తస్రావం జరిగి మృత్యువాత పడుతున్నారు. ప్రస్తుతం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకలు కావడంతో 24 గంటలు వైద్య సదుపాయం అందుతూ ఉంటుందనే నమ్మకంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వాస్పత్రిని 100 పడకలు చేయడం హర్షణీయం

పట్టణవాసి-వంశీనాని

పట్టణ, నియోజకవర్గ వాసుల కన్న కలలను ఎమ్మెల్యే బొల్లంమల్లయ్యయాదవ్ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి నెరవేర్చడం హర్షణీయం.త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆకాంక్షించారు.

సైబర్‌నేరాల పట్ల అవగాహనా సదస్సు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై హరికృష్ణ మాట్లాడారు.మహిళలు, పిల్లల భద్రత గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.100 డయల్ నెంబర్ గురించి సోషల్ మీడియా ఫ్రాడ్ ఓటీపీ భరోసా సెంటర్ల గురించి ఫ్రీ నెంబర్ 1930 గురించి ఫోన్ల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట షీ టీం ఎస్సై పాండునాయక్ జాఫర్, ఏఎస్ఐలు లింగారెడ్డి రమేష్, నాగయ్య, ప్రిన్సిపాల్ ప్రసాద్, పోలీస్‌కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య కృష్ణ, గుర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులకు పూర్వ వైభవం తెస్తాం

- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



రాష్ట్రంలో కుల వృత్తులకు పూర్వ వైభవం తెస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని కాశీనాధం ఫంక్షన్‌హాల్‌లో బీసీ కులాలకు లక్ష రూపాయల రుణాల చెక్కులను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. గత ప్రభుత్వాలు కులవృత్తులను విస్మరించడం వల్ల వృత్తులు వదిలేసి కూలీలుగా మారారన్నారు.కేసీఆర్ సీఎం పదవి చేపట్టిన తర్వాత సబ్బండ వర్గాలకు ఆర్థిక చేయూతనిస్తూ అండగా నిలుస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషలక్ష్మీనారాయణ, ఎంపీపీ చింత కవితరాధారెడ్డి, చుండూరు వెంకటేశ్వర్‌రావు, ఎలకబిందు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పద్మమధుసూదన్, కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కాసాని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగునికి స్కూటర్ బహూకరణ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

వాసవి ఎన్నారై క్లబ్ ఆధ్వర్యంలో దాతలు స్వామి కమలాకర్ గంగాభవాని, వాసవి ఎన్నారై క్లబ్ అధ్యక్షుడు పసుపర్తి కృష్ణమూర్తి, గుండా ఉపేందర్, వీర్లపాటి రమేష్, మిర్యాల వెంకటేశ్వర్లు, బోలగాని భిక్షపతి కమల హాస్పిటల్, అంజలి స్కూల్ పూర్వ విద్యార్థులు వెంకటేష్, నారాయణ విశాల్ ల భాగస్వామ్యంతో వికలాంగుడైన వల్లభోజు వెంకటేశ్వర్లుకు శుక్రవారం జిల్లా కేంద్రంలో 1, 20,000 రూపాయల విలువ చేసే స్కూటర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఎన్నారై క్లబ్ అధ్యక్షుడు పసుమర్తి కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజం లో సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని వికలాంగులకు చేయూత కల్పించేందుకు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి ఎస్ఆర్ఐ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పసుపర్తి కృష్ణమూర్తి, తల్లాడ శ్రీనివాస్, పసుపర్తి జ్యోతి, అనంతుల రవి, ఎస్వీఆర్‌కే ప్రసాద్ పాల్గొన్నారు.

బోదకాల వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

నవతెలంగాణ-అనంతగిరి



బోదకాల వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రత్యేక అధికారి డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి అన్నారు.శుక్రవారం త్రిపురవరం పరిధిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బోదకాల వ్యాధి నిర్మూలనకు డీఈసీ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు.మాత్రల పంపిణీ చేశారు.అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాల, త్రిపురవరంలో ఏర్పాటుచేసిన ఎండీఏ బూత్‌ను బూత్ ను పరిశీలించారు.బోదకాల వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఏడాదికొకసారి ఆల్బెండజోల్, డీఈసీ మాత్రలు వేసుకోవడం ద్వారా వ్యాధి రాకుండా కాపాడవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న,కళావతి, విజయకుమార్, పాఠశాల హెచ్ఎం,ఆరోగ్య కార్యకర్తలు రాధా, మహేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

20వతేదీ వరకు గృహలక్ష్మీ పథకానికి అవకాశం ఇవ్వాలి

నవతెలంగాణ-చిలుకూరు

ఈనెల 20వ తేదీ వరకు గృహలక్ష్మీ పథకానికి అవకాశం కల్పించాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి నాగాటి చిన్నరాములు అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ సరితకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం మాట్లాడుతూ మండలకేంద్రానికి 5 వేల ఇండ్లు అవసరం ఉండగా 500 ఇండ్లు ఇవ్వడంతో లబ్దిదారులకు ఇబ్బందులు తప్పవన్నారు.కనీసం మండలానికి 3 వేల ఇండ్లు ఇవ్వాలని కోరారు.గృహలక్ష్మీ పథకాన్ని ఇన్‌కమ్, కులం సర్టిఫికెట్లతో సంబంధం లేకుండా అమలు చేయాలన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో గద్దపాటి కిరణ్, పిల్లి వీరమల్లయ్య, బత్తిని వెంకటయ్య ఉన్నారు.



క్రీడలతోనే అసలైన విద్య

- క్రీడా హబ్‌గా సూర్యాపేట జిల్లా
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రస్తుత సమాజంలో చిన్నారులకు కావాల్సిన అసలైన విద్య క్రీడలతోనే లభిస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు క్రీడాసామగ్రి పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 155 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గురుకులాలు, మోడల్ స్కూళ్లకు క్రీడాసామగ్రితో కూడిన కిట్లను ఆయన పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడారు.జీవితాన్ని చదవడంలో క్రీడలదే ప్రముఖపాత్ర అన్నారు.చిన్న చిన్న కారణాలకు పిల్లలు ఇటీవల కాలంలో అఘాయిత్యాలకు పాల్పడటానికి కారణం తరగతి గది, హాస్టల్ గదికి పరిమవుతూ క్రీడలకు దూరంగా ఉండటం ,క్రీడా స్ఫూర్తి కొరవడటమే పిల్లల అఘాయిత్యాలకు కారణమన్నారు.ఇటీవల తాను సూర్యాపేట నియోజకవర్గంలో నిర్వహించిన క్రీడలలో సైతం వేలాదిగా ప్రజలు పాల్గొనడం అందునా మహిళలు 27 వేల మంది పాల్గొనడం ఎక్కువ ఆనందాన్ని ఇచ్చిందన్నారు.50 ఏళ్ళ వయసు లో సైతం మహిళలు కబడ్డీ ఆడటం, ఆటలు నిర్వహించినందుకు తనకు ధన్యవాదాలు చెప్పడం తనకు సంతృప్తినిచ్చిందన్నారు.సూర్యాపేట జిల్లాను క్రీడా హబ్ గా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, డీఈవో ఆశోక్, జిల్లా యువజన క్రీడల అధికారి బి.వెంకట్‌రెడ్డి, పీఈటీ మల్లేష్ పాల్గొన్నారు.

మహిళల పక్షపాతి సీఎం కేసీఆర్

నవతెలంగాణ-సూర్యాపేట

మహిళా ఆరోగ్యం,సాధికారతకు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో వాసవి -వనిత క్లబ్ ఆధ్వర్యం లో జరిగిన సాముహిక సీమంతాలు కార్యక్రమానికి ఆయన హాజరై 104 మంది గర్భిణులకు చీరలు, పండ్లు, పూలు పంపిణీ చేసి ఆశీర్వదించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కులమత భేదాలు లేకుండా ఇంతమంది పేద మహిళలకు వనిత- వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సాముహిక సీమంతాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ ఉప్పలలలితాఆనంద్, ఉప్పల ఆనంద్,గుండా శ్రీదేవి, రాచకొండ శ్రీనివాస్, చల్లా లక్ష్మీకాంత్, రాచర్ల కమ లాకర్, తోటశ్యామ్, లక్ష్మీ వెంపటి సురేష్,కలకోట లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రాణం పోసిన కానిస్టేబుల్ మల్లయ్య

నవతెలంగాణ-నూతనకల్



ద్విచక్ర వాహనం తోలుతూ రోడ్డుపై పడిపోయిన వ్యక్తికి పోలీస్ కానిస్టేబుల్ ప్రాణం పోసి ప్రమాదం నుండి కాపాడిన సంఘటన మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామ శివారులో గల జాతీయ రహదారి 365 పై శుక్రవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలపరిధిలోని కొత్త తండా గ్రామానికి చెందిన బానోతు రవీంద్ర నాయక్ వ్యక్తిగత అవసరం నిమిత్తం మండలకేంద్రానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎర్రపహాడ్ శివారులో గల జాతీయ రహదారిపై ఒక్కసారిగా కళ్ళు తిరిగి కింద పడిపోవడంతో అటుగా వెళుతున్న హెడ్‌కానిస్టేబుల్ ద్విచక్ర వాహనం నుండి కింద పడిపోయిన అతన్ని చూసి వెంటనే తనకు తోసిన ప్రథమ చికిత్స చాతిపై గట్టిగా వత్తి శ్వాస పీల్చుకునే వరకు ప్రయత్నం చేసి అనంతరం 108 వాహనం ద్వారా మండలకేంద్రంలోని ప్రాథమికఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం చేయించాడు. ప్రస్తుతం అతనికి ప్రాణాపాయం నుండి తప్పి ఆరోగ్యంగా ఉన్నాడు.తమ ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్‌కు బాధితుడు, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.పోలీస్ కానిస్టేబుల్ మల్లయ్య సమయస్ఫూర్తిని పలువురు కొనియాడారు.

నా మట్టి నా దేశం వారోత్సవాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దూపహాడ్ గ్రామంలో నా మట్టి నా దేశం వారోత్సవాలను నిర్వహించినట్లు గడ్డిపల్లి కేవికే శాస్త్రవేత్తలు ఎ కిరణ్, డి.ఆదర్శ్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ప్రతిజ్ఞతో మొదలు చేసి విద్యార్థులను, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశమంతటా వివిధ ప్రాంతాల నుంచి 7,500 కలశాలలో (కుండలలో) పవిత్ర మట్టిని, దాంతో పాటు మొక్కలను దేశ రాజధాని ఢిల్లీకి తీసుకెళ్లడం,ఆ మట్టితో ఢిల్లీలోని జాతీయ యుద్ధస్మారకం సమీపంలో అమృత్‌వాటికను నిర్మించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్సీ సామాజిక(గృహ) విజ్ఞానకళాశాల విద్యార్థినులు దివ్య, దీపికారెడ్డి, వైష్ణవి, శ్వేత, శివాని, మానోగ్న, శర్వాణి, భాగ్యశ్రీ, పుష్ప, రైతులు సూర్యనారాయణ, శ్రీనివాస్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



13, 14వ తేదీల్లో నిరాహార దీక్షలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలను కోరుతూ ఈనెల 13,14 తేదీలలో నిర్వహించే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి తాళ్లపల్లి గణేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం సుభాష్ నగర్ లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి గెజిట్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతల నాగరాజు, గజ్జల నరసింహులు, మొగిలి పాక కృష్ణ, దండు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.25వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని ప్రొద్దటూరు గ్రామంలో బుధవారం ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి పడి మృతిచెందిన బత్తుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గీతా కార్పొరేషన్ ఛైర్మెన్ పల్లె రవి కుమార్ పరామర్శించారు. వారికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మృతిచెందిన గీత కార్మికులకు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా త్వరలో అందేటట్లు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసుల కృష్ణ, ఎంకులు, గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను పూర్తిచేయాలి

- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి




నవతెలంగాణ-భువనగిరిరూరల్

స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆయన అధికారులతో ఆగస్టు15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సమీక్షించారు. అధికారులు సమన్వయంతో పనులు నిర్వహించాలని, అతిథులకు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజాప్రతినిధులకు ఆహ్వానం, వేదిక నిర్మాణం, ఫ్లవర్ డెకరేషన్, షామియానాలు, మైక్ సౌండ్, అభివృద్ధి సంక్షేమ పథకాల స్టాల్స్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో వేదిక నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు భాస్కరరావు, భువనగిరి ఆర్డీఓ అమరేందర్, అడిషనల్ డీసీపీ రవి కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఈఈ శంకరయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, బీసీసంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, సివిల్ సప్లయ్ డీఎం గోపీకృష్ణ, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లిఖార్జునరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారామ్, అధికారులు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బీ బంగ్లాకు మరమ్మతులెప్పుడో..!

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలోని రహదారి బంగ్లాలోని గదిలో పెచ్చులూడిపోయి మూడేండ్లు గడుస్తున్నప్పటికీ మారమ్మతుల పనులు చేపట్టడంలో మోక్షం ఎప్పుడు లభిస్తోందనని చర్చించుకుంటున్నారు. మూడేండ్ల క్రితం ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయిన తర్వాత ఎన్నికలపై సమీక్ష , మండల అభివృద్ధి కోసం సమావేశం నిర్వహించి మాట్లాడుతున్న క్రమంలో పై పెచ్చు ఊడి టీపై మీద పడడంతో స్వల్ప గాయాలై, పెద్ద ప్రమాదం నుండి బయటపడింది. అప్పుడు ఆ వార్త, రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. అయినప్పటికీ ఇప్పటివరకు సంబంధిత అధికారులు భవనానికి ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. ఇప్పటికీ ఆ గది ప్రెస్ మీట్ కి వాడడం లేదు. మరమ్మతు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను పలువురు కోరుతున్నారు.

డీఈ హేమంత్‌ను వివరణ కోరగా మరమ్మతుల పనుల కోసం నిధులు రావాల్సి ఉందని, పై అధికారులకు తెలిపామని ,పనులు త్వరలోనే చేపడతామనితెలిపారు.

ఒకసారి అవకాశమివ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం: బీర్ల

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని దాతర్ పల్లి, లప నాయక్ తండ, జంగంపల్లి, రాళ్ల జనగాం గ్రామాలలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఆయన వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి కల నెరవేరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాళ్ల జనగాం లో సుమారు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, యాదగిరిగుట్ట మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని ఆనంద్ గౌడ్, శ్రీశైలం, మోహన్ నాయక్, నరసింహ ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి



భువనగిరిలో..

నవతెలంగాణ-భువనగిరూరల్

మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి , సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్, ఎంపీడీఓలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులకు పాత పద్ధతిలో 45జీఓ ద్వారా ప్రస్తుతం వేతనాలు పది వేల లోపు మాత్రమే ఇస్తున్నారని ఇది సరైంది కాదన్నారు.జీఓ నెం 60 ద్వారా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహయ కార్యదర్శి మాయ కృష్ణ,ఆ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజు ,ఎస్ జంగయ్య నాయకులు పి. ప్రశాంత్, వై. వేంకట్ రేడ్డి ,రామేష్,జే.కిరణ్ కే. మదు, జే. మహేష్ పి. సంతోష్ కూమర్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్/ఆలేరురూరల్ : మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఇన్‌చార్జి తహసీల్దార్ ఎండి.ఇద్రీస్, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ సంఘం మండల అధ్యక్షుడు గ్యాదపాక యాదగిరి తో కలిసి మాట్లాడుతూ పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని, సేఫ్టీ మేజర్స్ ను ఇవ్వాలని కోరారు. ఈ నెల 16 నుండి జిల్లా ఎస్ఈ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ,23న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిస. నరహరి, ఎర. కనకరాజు, బాకీ. లక్ష్మయ్య, ఎం. సిద్దులు, బండి. మధు, రంగ. కుమార్ స్వామి, సుక్కరాజు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మిషన్ భగీరథ లో పని చేస్తున్న కార్మికుల కు కనీస వేతనం 26000రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తూర్కపల్లి. సురేందర్ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.శుక్రవారం కార్మికుల సమస్య లు పరిష్కరించాలని స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓకు వినతి పత్రాలు అందజేశారు, ప్రమాదబీమా 20లక్షలు కల్పించాలని, ప్రత్యేక డ్రెస్ కోడ్ ఏర్పాటు చేయాలనిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ,మండలనాయకులు. రాధారపు. మల్లేశం, నాగేష్,మిషన్ భగీరథ కార్మిక సంగం మండల అధ్యక్షులు.మైసొల్లా. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు.సుక్క. శ్రీకాంత్, కార్యదర్శి. దేశపాక. సురేష్, మండలనాయకులు :శివ, సైదులు, సురేష్, క్రిష్ణ,రాము,నర్సింహా పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలనురూ. 26 వేలు ఇవ్వాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు డిమాండ్ చేశారు. శుక్రవారం మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పోచంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించి వారికి గుర్తింపు కార్డులను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులుబొడ్డు రవికుమార్, కుక్క వంశీ ,పోత గళ్ళ ఐలేష్ ,శివకుమార్ ,నరసింహ, భాను వెంకటేష్ ,శివ, నరేంద్ర, పాల్గొన్నారు .

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ -వలిగొండ రూరల్

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని నాతాళ్లగూడెం కు చెందిన జెట్ట లింగ స్వామి (39)అను వ్యక్తి తన వ్యవసాయ పొలానికి నీరు పెట్టడానికి గురువారం సాయంత్రం వెళ్లాడు.వ్యవసాయ పొలంవద్దకు వెళ్లిన వ్యక్తి రాత్రి 11 గంటలవరకు ఇంటికి తిరిగి రాకపోయేసరికి గ్రామంలోని ఇరుగుపొరుగు వారికి సమాచారం ఇవ్వడంతో వారువెళ్లి చూడగా కాలువలో ఇరుక్కున్న చెత్తను తొలగించే క్రమంలో విద్యుద్ఘాతానికి గురై మృతిచెందినట్లు గమనించారు. వెంటనే వారు కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి పోస్టుమార్టరం నిమిత్తం మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య లలిత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు.

బ్యాంకు వాటాదారులకు 16శాతం డివిడెంట్

- చైర్మెన్ మందాడి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరిలోని శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు వాటాదారులకు 2022-23గాను 16శాతం డివిడెంట్ చెల్లిస్తున్నట్లు ఆ బ్యాంకు చైర్మెన్ మందాడి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారంఆ బ్యాంకు 50 సర్వసభ్య సమావేశం చైర్మెన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ వెంకట్ రెడ్డి 28వ వార్షిక నివేదికను ప్రవేశపెట్టి మాట్లాడారు. బ్యాంకు అభివృద్ధి బాటలో నడుస్తుందని తెలిపారు. బ్యాంకు వాటా దనము రూ.390.49 లక్షలు, డిపాజిట్లు రూ.9412.91 లక్షలు, లాభాలు రూ.107.25 లక్షలు నికర లాభం ఆర్జించినదని తెలుపుటకు సంతోషిస్తున్నామన్నారు. బ్యాంకుకు సంబంధించిన వాటా దారులు ఏదైనా ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు రూ.50,000 బీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఈ సమావేశంలో బ్యాంకు వైస్ చైర్మెన్ కొలుపుల వివేకానంద, డైరెక్టర్లు మందాడి పద్మ యేడవల్లి చంద్రకళ, చల్లగురుగుల రఘుబాబు, నువ్వుల సుధాకర్, ఆబోతుల గండేశ్వరరావు, సోమ రాజిరెడ్డి, మంచి కంటి రవికుమార్ మంచాల ప్రభాకర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వనమాల వనిత, ప్రమోటర్లు, మాజీ డైరెక్టర్లు, వాటాదారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మూత పడ్డ ఊరు-మనబడి



అధికారుల నిర్లక్ష్యం,ఉపాధ్యాయుడి అలసత్వంతో రూ.12 లక్షల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీర్ అయ్యిందని ఆ తండా గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలకు రాకపోవడంతో మూతపడింది.

- రూ.12లక్షలు వృథా
- నెరవేరని లక్ష్యం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని రాచకొండ ప్రాథమిక పాఠశాల ఒకప్పుడు 44 మంది విద్యార్థులతో కళకళ లాడింది.అప్పటివరకు అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయున్ని మరోచోటికి డిప్యూటేషన్ చేశారు. డిప్యూటేషన్ పై ఇక్కడికి వచ్చిన ఉపాధ్యాయుడు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించకుండా సమయ పాలన పాటించకుండా, తరచు సెలవులు పెట్టడం, ఇష్టానుసారంగా పాఠశాలకు వచ్చి వెళ్తుండడంతో పలుమార్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈఓకు ఫిర్యాదు చేశారు. పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించడంతో తమ పిల్లల భవిష్యత్తును ఆలోచించిన తల్లిదండ్రులు సమీపంలోని ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నారు. దీంతో ఆ పాఠశాల పిల్లలు లేని కారణంగా మూత పడింది.2022 జనవరిలో 317 లో ఇక్కడికి వచ్చిన ఉపాధ్యాయుడు ఎంఈఓ,క్లస్టర్ హెచ్ఎంలకు సమీప బంధు అయినందున్నే అతనిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అన్ని వసతులు ఉన్న తమ ఊరి పాఠశాలను తిరిగి తెరిపించాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సార్ రాక పోవడం వల్లనే పిల్లలు వేరే స్కూల్ కు వెళ్తున్నారు-మహేష్ రాచకొండ ఉపసర్పంచ్



సార్ రోజు పాఠశాలకు రాకపోవడం వల్లనే తండా విద్యార్థులు రంగారెడ్డి జిల్లా మంచాల, తిప్పాయిగూడెం పాఠశాలలకు వెళ్తున్నారు. సారు సరిగ్గా రావడం లేదని డీఈవో,ఎంఈఓ,క్లస్టర్ హెడ్మాస్టర్‌కు రాతపూర్వకం ఫిర్యాదు చేసినం, నోటి మాటగా చెప్పినా వారు పట్టించుకోలేదు. చూసి చూసి పిల్లలు ఇతర పాఠశాలలకు వెళ్లి చదువుకుంటున్నారు. తండాలో పాఠశాల మూత పడడం బాధాకరంగా ఉంది.

పిల్లలు లేక మూతపడింది -ఇన్‌చార్జి ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి

రాచకొండ ప్రభుత్వ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ముగ్గురు విద్యార్థులు మాత్రమే ఉన్నారు. జులై నెల వచ్చేసరికి ఒక్కరే మిగిలారు. పిల్లలు లేని కారణంగా ఆ పాఠశాల మూతపడింది. అక్కడ పని చేసే టీచర్‌ను డీఈఓ ఆదేశాల మేరకు చౌటుప్పల్‌కు డిప్యూటేషన్ చేసాం. అది ఏకోపాధ్యాయ పాఠశాల అతనికి ఆరోగ్యం బాగా లేని కారణంగా సెలవులు పెట్టాడు. క్లస్టర్ హెడ్మాస్టర్ కు బాధ్యతలు అప్పగించాం.

అధికారి,ఉపాధ్యాయునిపై చర్య తీసుకోవాలి కాట్రోత్ లచ్చిరాం, రాచకొండ తండా



మంచిగా నడిచే పాఠశాలను ఆగం చేసిన అధికారి,ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలి తిరిగి పాఠశాల తెరవాలి. పాఠశాల లేకపోతే మా పిల్లలు ఇబ్బందులు పడతారు. ఒకప్పుడు మంచిగా నడిచిన పాఠశాలను ఆగం చేసిండ్రు. పాఠశాలకు పెట్టిన అభివృద్ధి నిధులు గ్రామంలో పెడితే బాగుండేది. ఉపాధ్యాయునికి పోయిన సంవత్సరం కూర్చోబెట్టి జీతం ఇచ్చిండ్రు.



కులవృత్తుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

కులవృత్తుల అభివృద్దే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని ఊరచెరువులో రెండు కోట్ల రూపాయలతో రజకుల కోసం ఏర్పాటుచేసిన దోబీఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని కులవృత్తులను ప్రోత్సహించేందుకు సీఎం కేసీఆర్ ఎంతో కృషిచేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే ప్రతి వృత్తికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో ఛైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిరికటి నిరంజన్‌గౌడ్, కౌన్సిలర్లు దండ హిమబిందుఅరుణ్‌కుమార్, బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, ఎమ్‌డి.బాబాషరీఫ్, సుల్తాన్ రాజు, కోరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, మాజీ మార్కెట్ ఛైర్మెన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ ఛైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, పరమేశ్ పాల్గొన్నారు.

పల్లె నిద్రలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో పల్లెనిద్ర సందర్భంగా ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పాలడుగు గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, గ్రామశాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, కొంపల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

చీటింగ్ కేసు నమోదు

నవతెలంగాణ-ఆలేరు రూరల్



రైస్ పుల్లింగ్ పేరిట మోసాలకు పాల్పడుతున్న ఆలేరు మండలం శారాజీపేట గ్రామానికి చెందిన ముగ్గురు జనగాం జిల్లాకు చెందిన ఒకరిపై చీటింగ్ కేసు నమోదు చేశారు. శుక్రవారం ఎస్ఐ వెంకట శీను తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన మిట్టపల్లి సంజీవరావు తన కుమార్తె సౌజన్య పేరిట ఉన్న భూమి విక్రయించే సమయంలో హనుమకొండ కు చెందిన చంద్రారెడ్డి తో పరిచయం ఏర్పడింది. అప్పటికే సంజీవరావు రైస్ పుల్లింగ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. తనకు అతీత శక్తులు ఉన్నాయని రాగి పాత్రలతో అద్భుతాలు సృష్టిస్తామని తక్కువ సమయంలోనే కోట్లకు పడిగేత్తుతామని చెప్పడంతో చంద్రారెడ్డి రెండుసార్లు 30 లక్షల రూపాయలు సంజీవరావు కు ఇచ్చాడు. కొన్ని రోజుల తర్వాత మోసపోయారని చంద్రారెడ్డి ఆలేరు పోలీస్ స్టేషన్లో సంజీవరావు పై ఈనెల 7వ తేదీన కేసు పెట్టాడు. ఈ మేరకు ఎస్ఓటి పోలీసులు సంజీవరావు ఇంటి పై దాడి చేయగా రైస్ పుల్లింగ్ లో ఉపయోగించే రాగి పాత్ర 40 వేల నగదు 4 తులాల బంగారం ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. సంజీవరావు అతని భార్య కమలాదేవి కుమార్తె సౌజన్యతో పాటు జనగామ కు చెందిన రోజు మధుసూదన్ పై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు . మదన్మోహన్ పరారీలో ఉన్నారు. ముగ్గురుని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

అంబులెన్స్ ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

అంబులెన్స్ ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ నుండి వస్తున్న అంబులెన్స్ వాహనం ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టింది. ద్విచక్ర వాహనం నడుపుతున్న చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కొండ ప్రసాద్(29)కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అంబులెన్స్ డ్రైవర్‌ను అదుపులో తీసుకొని కేసు నమోదుచేసినట్టు ఎస్ఐ దేవేందర్ తెలిపారు.

విద్యార్థులకు టై, బెల్టులు బహూకరణ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం తాళ్ళవెల్లంల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్ పది వేల రూపాయల విలువైన టై, బెల్టు, ఐడి కార్డులను ఉచితంగా పంపిణీ చేశారు. అంతేకాకుండా ఆగస్టు 15 సందర్భంగా విద్యార్థుల బహుమతుల కోసం ఐదు వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అందరూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మెన్ జోగు లావణ్య లింగస్వామి, ప్రధానోపాధ్యాయులు ఎన్.సైదులు , ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసులు, ఏ .ఆంజనేయులు, వీ.కిరణ్ కుమార్, కె .కాటమయ్య ఎం. లింగారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణులకు ఆరోగ్య లక్ష్మి భోజనాలు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీలకు ఆరోగ్య లక్ష్మి భోజనాలు ఏర్పాటు చేశారు. సమ్, మమ్, పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ,హెల్త్ సూపర్వైజర్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

టేబుల్స్ పంపిణీ

నవతెలంగాణ-హాలియా

కేసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్‌కి కేసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి టేబుల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ జీ.కృష్ణమూర్తి, టీచర్స్ అరవింద్ కుమార్, వెంకట్రాంరెడ్డి, షరీఫ్, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డి, బందే రాజశేఖర్‌రెడ్డి, ఎన్.వెంకటేశ్వర్లు, ఫైసల్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షునిగా సైదులు

నవతెలంగాణ-మునుగోడు



ఐఎన్‌టీయూసీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులుగా మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన భీమనపల్లి సైదులును నియమిస్తూ ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు మాట్లాడారు. రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. తమ నియామకానికి సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి చలమల్ల అమరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ, ఉపాధ్యక్షులు మేకల ప్రదీప్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నక్క వెంకన్న యాదవ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్.రంగనాథన్ జయంతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎన్జీ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఇన్ ఇండియా డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ 131వ జయంతి వేడుకను శుక్రవారం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అంతటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకులు డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడారు. ఎస్ ఆర్ రంగనాథన్ గ్రంథాలయ సమాచార శాస్త్రం, విశ్వ విద్యాలయాలలో ఏర్పాటు చేయుటలో గ్రంథాలయాల నిర్వహణలో ఎంతగానో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కృష్ణ కౌండిన్య, యాదగిరి, సుబ్బారావు, దీపిక, యాదగిరి రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనాథ్ పటేల్ ,శివరాణి, శిరీష, శ్రీధర్, నారాయణరావు, చంద్రయ్య, గ్రంథాలయ సిబ్బంది అసిస్టెంట్ లైబ్రేరియన్, మన్నెమ్మ, వెంకట్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మోదీనిగూడెం సర్పంచ్

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మోదినిగూడెం గ్రామ సర్పంచ్ పగడాల సైదులు ఆధ్వర్యంలో వార్డు సభ్యులు గంగాధరి సైదులు, యాదగిరిరెడ్డితో పాటు గ్రామానికి చెందిన 100 మంది శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చిరుమర్తి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మెన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, నాయకులు మాద నాగరాజు, గుర్రం గణేష్, సైదిరెడ్డి, పవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పొంగి పొర్లుతున్న డ్రెయినేజీతో అవస్థలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీ గాంధీ బజార్‌లోని వెనుక భాగంలో డ్రయినేజీ పొంగిపొర్లుతుంది. దీని కారణంగా దుర్వాసనను వేదజల్లుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందలాది మంది ప్రజలు నడిచే రోడ్డుపైకి పక్కనే ఉన్న డ్రెయినేజీ అనేక రోజులగా పొంగి పొర్లి నిత్యం 7, 8 వార్డులోని మెయిన్ రోడ్డు అంతా నిండిపోతున్నది. ఈ మురికి నీటిని తొక్కుకుంటూ నడవాల్సిన దుస్థితి నెలకొంది. గతంలోనూ ఇదే సమస్యలతో అనేకసార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్న నామమాత్రపు పనులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారే గాని శాశ్వత పరిస్కారం చూపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డు వెంబడి బడిపిల్లలు వెళుతుంటారని, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షాకాలం కావడం డ్రెయినేజి పొంగి దుర్వాసనతో పాటు దోమలు విపరీతంగా పెరిగి అనారోగ్యానికి గురౌతున్నామన్నారు. ఈ సమస్యను మున్సిపాలిటీ అధికారులు, పాలకులు పట్టించుకుపోవడం గమనార్హం. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.



సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కమిషనర్ వీరారెడ్డికి వినతి

నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని గాంధీ పార్క్ వెనకవైపు గల రోడ్డులో డ్రైయినేజీ పొంగి 7, 8 వార్డులలోని మెయిన్ రోడ్డు గుండా మురికి నీరు ప్రవహిస్తుండటంతో విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుందని, దీని వలన దోమలు విపరీతంగా పెరిగి అనారోగ్యం పాలవుతున్నామని డ్రెయినేజి సమస్యను శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ శుక్రవారం నందికొండ కమిషనర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగయ్య, చంద్రకాంత్, చాద్ పాషా, జావిద్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకార లోపం ఉన్న చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యలక్ష్మి భోజనం పెట్టి, చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దీపక్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పద్మ, యశోద, వైద్యులు, స్టాఫ్ నర్స్, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ కార్యకర్తలకే గృహలక్ష్మి'

నవతెలంగాణ-దామరచర్ల

గృహలక్ష్మీ పథకంలో బీఆర్ఎస్ కార్యకర్తలనే లబ్ధిదారులుగా నాయకులు ఎంపిక చేస్తున్నారని దామరచర్ల, వీర్ల పాలెం గ్రామాల సర్పంచ్‌లు బంటు కిరణ్, అంజిరెడ్డి ఆరోపించారు. దామరచర్లలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. దామరచర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఉన్న గ్రామాలలో ప్రభుత్వ పథకాలు గురించి ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని చెప్పారు. గృహలక్ష్మీ పథకం లబ్ధిదారులని గ్రామసభల ద్వారానే ఎంపిక చేయాలన్నారు. ఈ విషయం లో ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెంకన్న యాదవ్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సందాల శంభయ్య మాదిగ, కోటి రెడ్డి గారు, బీసం కోటి , వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ ఎస్ఎస్ఎల్ జిల్లా నాయకులు డాక్టర్ సందాల సదానందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు జానపాటి రామరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-డిండి



డిండి మండలం బొగ్గులదోన మాజీ సర్పంచ్ తండు వెంకటయ్య కుమారుడు తండు రవితేజ విగ్రహాన్ని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. డిండి మండలం బొగ్గులదోన గ్రామంలో రవితేజ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవితేజ మృతి చాలా బాధాకరమని తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్ రావు, పీఏసీఎస్ చైర్మెన్ మాధవరం శ్రీనివాస్‌రావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్ పేర్వాల జంగారెడ్డి, మాల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంతురావు, తండు వెంకటయ్య, తండు చంద్రయ్య, వెంకటయ్య కలిమ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ రవిందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దామరచర్ల సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని కోరారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించి పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ కార్యదర్శి బుడిగ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పలు విద్యాసంస్థలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం నమోదు చేసిన సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, పారిశుద్ధ్య కార్మికులను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల కార్యదర్శి కుర్ర రాహుల్, కిరణ్, ఆంజనేయులు,రాజేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రాల పరిశీలన

నవతెలంగాణ-చిట్యాల



వ్యవసాయ క్షేత్రాల పరిశీలన, వాతావరణ పరిరక్షణలో భాగంగా కోర్ కార్బన్‌ఎక్స్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్, ఎస్వీ గ్రామీణ అభివృద్ధి సంస్థ, నల్లగొండ వారు చిట్యాల మండలం ఉరుమడ్ల, వట్టిమర్తి గ్రామాల్లోని వ్యవసాయ క్షేత్రాలను శుక్రవారం పరిశీలించారు. రైతులకు వ్యవసాయంలో మెరుగైన పద్ధతులను, తడిపొడి విధానం గురించి తెలియపర్చారు. ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల బాధ్యులు నీరజ్, గౌస్ మియా, కోఆర్డినేటర్లు నరేష్ కుమార్, ఉయ్యాల రాజు, సాగర్ల నరేష్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులు ప్రారంభించాలని వినతి

నవతెలంగాణ-హాలియా

పెండింగ్ పనులు ప్రారంభించాలని 11వ వార్డు కౌన్సిలర్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి హాలియా మున్సిపల్ కమిషనర్ కందిమల్ల వీరారెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడారు. నాగార్జునసాగర్ ఉప ఎన్నికలలో భాగంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ సందర్భంగా ప్రత్యేక అభివృద్ధి నిధులలో భాగంగా 25 కోట్లు కేటాయించారు. అభివృద్ధి పనులకు టెండర్ ప్రక్రియ పూర్తై సుమారు 9 మాసాలు గడిచినా నేటికీ ఎటువంటి పని ప్రారంభం కాలేదని, తక్షణమే ఈ పనులు ప్రారంభించాలని లేనిపక్షంలో సంబంధిత కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

గ్రూప్2 పరీక్షలు వాయిదా వేయాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయాలని మిర్యాలగూడ డిఏఈ రాధకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిల్లంచర్ల అభి, అసెంబ్లీ కన్వీనర్ పెదమాం భరత్ మాట్లాడారు. ఎంతో కాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాదిమంది అభ్యర్థులకు ఒకే నెలలో జేఎల్, గురుకుల తదితర పరీక్షలు ఉండటం, అన్ని పరీక్షలు నెలన్నర సమయంలో నిర్వహించడం వల్ల అభ్యర్థులు మానసికంగా ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, అసెంబ్లీ కన్వీనర్ రతన్ సింగ్ నాయక్, పట్టణ అధ్యక్షులుదొండపాటి వెంకటరెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొండేటి సరిత, ఫ్లోర్ లీడర్ చిలుకూరి శ్యామ్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సంపూర్ణ భోజనం

నవతెలంగాణ-డిండి

డిండి ప్రభుత్వ ఆస్పపత్రిలో కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం గర్భిణీలకు ఒకరోజు సంపూర్ణ బోజనం పెట్టారు. పాలకూర పప్పు, పాలు, పెరుగు, పౌష్టిక ఆహారంతో బోజనం అందచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య, అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, మంగమ్మ సత్తవని, పద్మ, అంగన్వాడి హెల్పర్లు సైదమ్మ, నాగమణి, గర్భిణీలు శిరీష, స్వాతి, మంజు, బంగారమ్మ, విజిత, కవిత, చందన తదితరులు పాల్గొన్నారు.

13న యుద్ధభేరి బహిరంగసభ

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 13న జగిత్యాల జిల్లా కోరుట్లలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్వర్యంలో జరిగే పద్మశాలి రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మాలిపురం పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మద్దూరి ఉమేశ్ కోరారు.శుక్రవారం మండలకేంద్రంలో బహిరంగసభకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వంగరి సోమయ్య, కోశాధికారి కొక్కుల సోమనర్సయ్య, సహాయ కార్యదర్శి ఎనగందుల రవి, సలహాదారులు మద్దూరి గోవర్ధన్, కార్యవర్గ సభ్యులు మద్దూరివెంకన్న, అమృతం రాజు, దుస్సా వేణుగోపాల్,సంఘం సీనియర్ నాయకులు వంగరి సోమయ్య,వంగరి బ్రహ్మం,మద్దూరి కృష్ణమూర్తి, వంగరిసోమయ్య, ఎలే శ్రీనివాస్, మామిడాల వెంకన్న, దుస్సా రామ్మూర్తి,వంగరి సూర్య నారాయణ,వంగరి సోమకృష్ణ, మద్దూరిశేఖర్,వెంగలిమధు,వంగరి సత్య నారాయణ, చిలుకామరి జయరాములు, వీరబతిని మల్లయ్య,వంగరి లక్ష్మీ నారాయణ, వంగరి ఉపేందర్,కోట సిద్దిరాములు,కోట రాములు, వంగరి కిషన్,వంగరి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఖాళీగా ఉన్న డాక్టర్, నర్సుల పోస్టులు భర్తీ చేయాలి.

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న డాక్టర్, నర్సుల పోస్టులను భర్తీ చేయాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ నాగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి వీరబోయిన రమేశ్, జిల్లా కోశాధికారి బండి రవి అన్నారు.శుక్రవారం ఆ ప్రగతిశీల యువజన సంఘం అధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో సర్వేలు నిర్వహిస్తున్నామన్నారు.ఆత్మకూర్ఎస్ పీహెచ్‌సీ కేంద్రానికి రోజుకు 150 నుండి 200 మంది ఔట్ పేషెంట్స్ వస్తున్నారన్నారు.ఇద్దరు డాక్టర్లు, 10 మంది నర్సులు ఉండాల్సిన పీహెచ్‌సీలో కేవలం ఒక్క డాక్టర్, ఆరుగురునర్సులు మాత్రమే ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దడిగెల లింగయ్య, కొమ్ము దేవలింగం, తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఉప్పల జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా ఈటబోయిన బాలకృష్ణ ,ఉపాధ్యక్షులు గా పొలగొని కరుణాకర్ గౌడ్ ,కోశాధికారి ఎల్లబోయిన శ్రీహరి ,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా గుదే బీరుమల్లేశ్, బేతాళ శ్రీనివాసులు, ఎడిజేర్ల భూపాల్, జూపల్లి బాలకృష్ణ ,దాసరి కృష్ణారెడ్డి, వడ్లకొండ అనిల్, లను ఎన్నుకున్నారు .

సీసీరోడ్డు నిర్మాణపనుల పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక పహాదీనగర్ మదీనా మస్జీద్ లో స్పెషల్ డవలప్‌మెంట్ నిధుల నుండి మస్జీద్ కంపౌండ్ వాల్ చుట్టూ సీసీ రోడ్డు ఏర్పాటును మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వార్డ్ కౌన్సిలర్ ఎండి. అజీమ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు హబీబ్ చిస్తీ, రచ్చ శ్రీనివాస్, బబ్లు పప్పు, బాబా, ఆమెర్ ఇంతియాజ్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-గుండాల

మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలను స్వీకరించిన ఎల్.మంగను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్,మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్ నాయకులు కోలుకొండ రాములు,తాండ్ర శోభన్ బాబు,సింగారం ఉప్పలయ్య, మల్లేష్, మచ్చగిరి,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

నవతెలంగాణ-భువనగిరి

వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగంలో ఎయిడ్స్‌పై శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులకు 5కే రన్ నిర్వహించారు . హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పై అందరికీ అవగాహన వ్యాధి ఎలా సంక్రమిస్తుంది అనే విషయాలు విద్యార్థులకు అవగాహన జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ వై పాపారావు అవగాహన కల్పించారు.అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ వై పాపారావు , డీపీఎమ్‌టిఎస్ ధరణి కుమార్, సతీష్ కుమార్, సంపదయ్య , సైదులు సీడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ భాను కుమార్ పాల్గొన్నారు.

రూ. 10వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గుండాల

మండలంలోని నూనెగూడెం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు,నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు పాలడుగు అరవింద్ ఇటీవల గుండెపోటుతో ఆకస్మాత్తుగా మరణించాడు.మృతుడి సోదరుడు పాలడుగు మల్లేష్ ఎస్ఎస్ సీ స్నేహితులు శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించి,స్నేహితుల సహకారంతో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో కారుపోతుల సాయి కుమార్,కాలి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు భూధాన్‌పోచంపల్లికి మంత్రి కేటీఆర్ రాక



- **నేతన్న విగ్రహావిష్కరణ**

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

జాతీయ చేనేత వారోత్సవాల భాగంగా నేడు పోచంపల్లి పట్టణ పురపాలక కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నేతన్న విగ్రహాన్ని మంత్రి చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు కేటీఆర్‌నేడు ప్రారంభించనున్నారు. ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం భారత్ ఇంటిగ్రేటెడ్ హ్యాండ్లూమ్ యూనిట్ సందర్శన, నేతన్న విగ్రహాన్ని ఆవిష్కరణ, వెజ్ నాన్ వెజ్ మార్కెట్ భవన నిర్మాణం, దోభీఘాట్ నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణ శంకుస్థాపన పనులు, సైడ్ డ్రైన్స్ ప్రారంభోత్సవ పనులు, పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ శంకుస్థాపన పనులు, చేనేత వారోత్సవ ఏర్పాటు పనులను డీసీపీ రాజేశ్‌చంద్రతో కలిసి పరిశీలించారు.శాంతిభద్రతల విషయంలో అలర్ట్ గా ఉండాలని పోలీసులను ఆదేశించారు.కేటీఆర్ పర్యటనలో మొదటి నుంచి చివరి వరకు అన్ని విషయాల్లోనూ ఎలాంటి అవాంతరాలు జరగకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జరుగుతున్న ఏర్పాట్లను చూసి ఇరువురు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి వైస్ ఎంపీపీ పాక వెంకటేశం , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి , ఆర్డీఓ జగన్నాధరావు, ఏసిపి మొగిలయ్య, జిల్లా చేనేత శాఖ అధికారి విద్యాసాగర్, తహసీల్దార్ వీరాబాయి, ఎంపీడీఓ బాలశంకర్, అధికారులు పాల్గొన్నారు.

దెబ్బటి చిత్తారి సంతమసభ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో దెబ్బటి చిత్తారి వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన స్థూపం వద్ద గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా గీతా కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడుగా బైరు మల్లయ్య నాయకత్వన పనిచేసిన గొప్ప వ్యక్తి దెబ్బటి చిత్తారి అని ఆయన కొనియాడారు. ఆయన పోరాట పటిమ ఇప్పటికీ పార్టీలో కొనసాగుతూనే ఉందన్నారు. చిత్తారి కుటుంబ సభ్యులు భార్య అండాలు కుమారులు బక్కయ్యభూషన్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి దెబ్బటి బక్క సంజీవ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,చిన్నకొండూరు ఎంపీటీసీ వెంకటేశం,మండల కమిటీ సభ్యులు తడక మోహన్ నేత,పల్లె మధు కృష్ణ,మాజీ ఎంపీటీసీ బత్తుల శంకరయ్య గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ పబ్బతి వెంకయ్య, గ్రామ శాఖ నాయకులు బుట్టి కృష్ణ, పుల్లయ్య,చంద్రశేఖర్,గంగాధర్,నరసింహ,కృష్ణయ్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-గుండాల

మండలంలోని అనంతారం గ్రామం నుండి బీఆర్ఎస్ మాజీ వార్డు మెంబర్ లతో కలిసి 150 మంది కార్యకర్తలు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సమక్షంలో శుక్రవారం ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బీర్ల ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం,యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్,సీనియర్ నాయకుడు గుండ్లపల్లి భరత్ గౌడ్,సర్పంచ్ తుమ్మ డెన్నిస్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాజరత్నం,గ్రామ శాఖ అధ్యక్షుడు రాములు,ఉపసర్పంచ్ సోమనర్సయ్య వార్డ్ మెంబర్లు స్వామి,సంపత్,వహీద్, యాదయ్య, బాలరాజు, మల్లయ్య, రాములు, రాజు, జలీల్, ఇమామ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మసీదుగూడెంలో విద్యుత్ ఉపకేంద్రంకు శంకుస్థాపన

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మండలంలోని మసీదుగూడెంలో విద్యుత్ కేంద్రాన్ని ,పంతంగి గ్రామంలో బీటి రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ప్రత్యేక చొరవతోటి అభివృద్ధి పనులు చేపట్టన్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ చెన్నగొని అంజయ్య గౌడ్,స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ క్యాన్లు పంపిణీ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదినం ఈనెల 16న ఉన్నందున సొంత గ్రామమైన వంగపల్లిలో శుక్రవారం ప్రతి ఇంటికి వాటర్ క్యాన్లను గ్రామ ఉపసర్పంచ్ రేపాక స్వామి, ఎంపీటీసీ రేపాక మౌనిక, గ్రామ శాఖ అధ్యక్షులు అచ్చిన కృష్ణ స్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రగాని నిరోషా జహంగీర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు ఎండి అజ్జు, పిఏసీఎస్ డైరెక్టర్ కానుగు బిక్షం గౌడ్, వార్డు మెంబర్లు కానుగు సంధ్య, బొట్టు రాజు, ఆకుల సంతోష మధు, కానుగు పద్మ జహంగీర్, తాటిపాముల రజిని రవీందర్, ఎడపల్లి వెంకటేష్ బెల్లంకొండ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కుల, ఆదాయం ధృవీకరణపత్రాల విషయంలో జాప్యం చేయొద్దు

ఆత్మకూరుఎస్ :కులం, ఆదాయం ధృవీకరణపత్రాల విషయంలో జాప్యం చేయొద్దని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ పుష్పకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గోపగాని రవికుమార్, నాయకులు కొనపర్తి యశ్వంత్, బానోతు యాకన్న, ఓర్సు మున్నా ఉన్నారు.

గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అక్టోబర్ 29,30 న నిర్వహించే గ్రూప్ 2 పరీక్షను మూడునెలల పాటు వాయిదా వేయాలని జిల్లా గ్రంథాలయ నిరుద్యోగ అభ్యర్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం స్థానిక జిల్లా గ్రంథాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేండ్ల తర్వాత విడుదల చేసిన నోటిఫికేషన్స్ సరైన సిలబస్ ఇవ్వకుండా 70 శాతం సిలబస్ మార్చి మార్కెట్‌లో మెటీరియల్ దొరకక నానా అవస్థలకు గురవుతున్నారన్నారు.వెంటవెంటనే పరీక్షలు నిర్వహించడం బాధాకరమన్నారు.అదేవిధంగా జీఓ 46ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నిరుద్యోగ అభ్యర్థులు, శతకోటి పరుశరామ్,ఎడ్ల మహేష్, లెనిన్, వెంకటేష్, విట్టల్, వీరబాబు, సుధా, అనిత, సాహితి, రుచిత, పావని తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మండలంలోని మందుల గూడెం గ్రామపంచాయతీ సింగరాయ చెరువులో గ్రామపంచాయతీ నిధులు రూ.25లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను శుక్రవారం సర్పంచ్ బూరుగు చంద్రకళకృష్ణారెడ్డి ప్రారంభించారు. సీసీ రోడ్ల వేయడం, డ్రెయినేజీ పనులు మంచినీటి పైపుల పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం,ఉపసర్పంచ్ బోరెం ప్రకాశ్ రెడ్డి,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

నవతెలంగాణ-గుండాల

మండలంలోని నూనెగూడెం గ్రామంలో శుక్రవారం రాష్ట్ర పశు వైద్య, పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో గాలికుంటు,ముద్ద చర్మం వ్యాధి,నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని డీఎల్‌పీఏ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.నూనెగూడెం గోపాలమిత్ర కేంద్రంలో కృత్రిమ దూడలను,దూడల చెవులకు ట్యాగింగ్,రిజిస్ట్రేషన్ కార్యక్రమాలను పరిశీలించి గోపాలమిత్ర వంగూరు గోవింద్ ప్రగతి,పనితీరు పట్ల అభినందించారు.ఈకార్యక్రమంలో పశు వైద్యాధికారులు ప్రత్యూష,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలి

నవతెలంగాణ-మోత్కూర్

ఎంపీ బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, పార్లమెంట్ లో బీజేపీ ప్రభుత్వ అవిశ్వాసంపై చర్చ సందర్భంగా సీఎం కేసీఆర్ పై సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేసి తెలంగాణ ప్రజల మనోభావాలు కించపర్చారని బీఆర్ఎస్ జిల్లా నాయకులు జంగ శ్రీను అన్నారు. శుక్రవారం మోత్కూర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించడం లేదని, తెలంగాణపై చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుంచి రావాల్సిన రూ. 1.90 లక్షల కోట్ల నిధులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. సంజయ్ ఎంపీగా ఉండి రాష్ట్రానికి, కనీసం ఆయన పార్లమెంట్ నియోజకవర్గానికైనా కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని ప్రశ్నించారు.

బిక్కేరు వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలి

నవతెలంగాణ-గుండాల

గుండాల-నూనెగూడెం గ్రామాల మధ్య ఉన్న బిక్కేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధ్వంసమైన బ్రిడ్జిని పరిశీలించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలు,వరదల వల్ల బ్రిడ్జికి గండిపడిందన్నారు. హైలెవెల్ బ్రిడ్జి నిర్మిస్తామని హామీనిచ్చి ఏడాది గడిచినా పనులు చేపట్టకపోవడం సరికాదన్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూనెగూడెం మాజీ సర్పంచ్ అండెం నర్సిరెడ్డి,అన్నెపర్తి యాదగిరి,పాలడుగు మల్లేష్,ఎస్ కే మహమ్మద్,ఎడవల్లి శ్రీనివాస్,హరికృష్ణ,అన్నెపర్తి లక్ష్మి, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బూత్‌స్థాయి సన్నాహక సమావేశం

ఆలేరుటౌన్ :ఆలేరు పట్టణ కేంద్రంలో శుక్రవారం 183,184, 177,185,186, 190,187,188 లో బీజేపీ బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ , వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, జహంగీర్, తోట మల్లయ్య , కామిటికారి కృష్ణ, బందెలసుభాష్ , రాజు, ఎలగందుల రమేష్, పస్తం ఆంజనేయులు, తోట శోభారాణి, కంతులశంకర్, నందగంగేష్, కుడికాల మురళి పాల్గొన్నారు.

నవతెలంగాణ

విధులను సక్రమంగా నిర్వర్తించాలి




● జిల్లా కలెక్టర్ కర్ణన్
నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్
వైద్యారోగ్య సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ.. రోగులకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్వీ.కర్ణన్ అన్నారు. శుక్రవారం వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఇప్పటివరకు ఆరోగ్య మహిళా చికిత్స ద్వారా ఎంతమందికి టెస్టులు, బ్లడ్ టెస్ట్, యూరిన్ టెస్ట్, షుగర్ టెస్ట్, బీపీ టెస్టుల వివరాలు నమోదు చేసిన రికార్డులను పరిశీలించారు. మండల పరిధిలో పల్లె దవకానాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ బ్లడ్ టెస్ట్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, వైద్య అధికారి డాక్టర్ సుచరిత, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీను, ఎంపీపీ సునీత, ఇన్‌చార్జి ఎంపీడీవో (ఎంపీవో) సంగీత, తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికల హామీలను అమలు చేయాలి



● టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చలమల్ల కృష్ణారెడ్డి
నవతెలంగాణ-మర్రిగూడ
మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి కాలయాపన చేస్తుందని, తక్షణమే వాటిని అమలు చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండలంలోని తమ్మడపల్లి, అజ్జలపురం, నర్సింలపురం, తిరుగండ్లపల్లి ఎర్రగండ్లపల్లి కొండూరు, గ్రామాలలో ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని గతంలో రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. ప్రజలను మోసం చేయటంలో బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటేనన్నారు. ప్రభుత్వం రైతులకు రుణమాఫీ వడ్డీతో సహ మాఫీ చేయాలని,రుణమాఫీ విషయంలో ప్రభుత్వ జాప్యం వలన అప్పు అసలు కంటే వడ్డీనే ఎక్కువై రైతులకు భారంగా మారిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం భూ నిర్వాసితుల విషయంలో ఒకే రాష్ట్రంలో ప్రాంతీయ భేదాలు చూపిస్తుందని, మల్లన్న సాగర్ ప్రాజెక్టులో ఏవిధంగా అయితే భూ నిర్వాసితులకు ప్యాకేజీ ప్రకటించిందో అదే మాదిరిగా శివన్నగూడ రిజర్వాయర్ భూ నిర్వాసితులకు ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరించి, ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరిన కార్యకర్తలకు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దం నరసింహగౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బేతా వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, ఎన్నమనేని సుధాకర్‌రావు, మాధగోని కృష్ణయ్య, సిద్దాపురం జంగయ్య, పగిళ్ల శంకర్, బన్సీలాల్ శ్రీను నాయక్, దేవేందర్, ఖదీర్, జంగయ్య తదితరులు, పాల్గొన్నారు.

ఆరోగ్య లక్ష్మి సమిష్టి భోజనాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి
మండల పరిధిలోని అక్కినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గర్భిణీలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్యలక్ష్మి సమిష్టి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, ఐసిడీఎస్ సూపర్వైజర్ అంజలి ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి
సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో చిట్యాల మండలం ఏపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు, నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాలెం మల్లేష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొలను సతీష్, ఎంపీటీసీ భూపాల్‌రెడ్డి, యువజన నాయకులు పాలెం మహేష్, దేవతల శివ, సామ నరేష్, ఎల్లంకి సురేష్, బండ సురేష్, బండ శివ తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాను విజయవంతం చేయండి



నవతెలంగాణ-కొండమల్లేపల్లి
సీపీఎస్ విధానం రద్దుతో పాటు ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై యూఎస్ పీసీ ఆధ్వర్యంలో ఈనెల 12న జిల్లా కేంద్రంలో ర్యాలీ, సెప్టెంబర్ 1న హైదరాబాదులో నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు గనిమల్ల శ్రీరాములు పిలుపునిచ్చారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందా సత్యనారాయణ చేతుల విధంగా యూఎస్ పీసీ మహాధర్నా వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దుతో పాటు విద్యారంగా సమస్యలను ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చేపూరి సంజీవ్ కుమార్, జి.దేవకుమార్, నల్ల నరసింహ, నాగేంద్రమ్మ, జనార్దన్‌రెడ్డి, ఆనందరావు, చంద్రయ్య, ఎబినైజర్, మోహన్ వెంకట్, జార్జిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, క్రాంతి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన సంప్రదాయానికి ప్రతీక తీజ్ పండుగ



● ఎమ్మెల్యే రవీంద్ర కుమార్
నవతెలంగాణ-చింతపల్లి
గిరిజనుల సాంప్రదాయానికి తీజ్ పండుగ ప్రతీక అని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలం ధైర్యపూరి తండాలో ఎమ్మెల్యే తీజ్ వేడుకలలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాంకుడావత్ బాల్ సింగ్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్యాసాగర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఉజ్జయిని నరేందర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి విజమూరి రవి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్
మండల కేంద్రంలో కస్తూరిబా పాఠశాల బిల్డింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వాలు, నూతన కస్తూరిబా పాఠశాల బిల్డింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ పాఠశాల అద్దె భవనాలలో విద్యార్థినిలు అనేక సమస్యలతో సతమత అవుతున్నారన్నారు. నూతనంగా నిర్మిస్తున్న కస్తూరిబా పాఠశాలను కాంట్రాక్టర్ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేటి చందు, సాయి, దోసపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-నాంపల్లి
విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడ రాణించాలని బీఆర్ఎస్ నాయకులు కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తనయుడు కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 50 లక్షలతో నియోజకవర్గంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం నాంపల్లి మండలంలోని మోడల్ స్కూల్, జెడ్పీహెచ్ఎస్ నాంపల్లి, జెడ్పీహెచ్ఎస్ వసునూరు, జెడ్పీహెచ్ఎస్ ముష్టిపల్లి పాఠశాలలో విద్యార్థులకు వాలీబాల్, సెటిల్, క్యారం బోర్డ్, చెస్ క్రీడలకు సంబంధించిన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు, మండల అధికార ప్రతినిధి పోగుల వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోరే యాదయ్య, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కడారి శ్రీశైలం యాదవ్, నడింపల్లి యాదయ్య, ఇట్టం వెంకట్ రెడ్డి, యంపిటీసీ రామావత్ బుజ్జి చందూలాల్, సర్పంచ్ లు గుండాల అంజయ్య, రామావత్ సుగుణ శంకర్‌నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ బెల్లి సత్తయ్య, కుంభం చరణ్‌రెడ్డి, గౌరు కిరణ్, ఎదుళ్ల యాదగిరి, గంజి సంజీవ, ఎదుళ్ల సుందర్, మేకల దేవేందర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్య



నవతెలంగాణ-మునుగోడు
అప్పుల బాధ తాలలేక మనస్తాపానికి గురై ఓ యువ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొరటికల్ గ్రామానికి చెందిన అన్నం కృష్ణ (32) గత కొంతకాలంగా తమకున్న సొంత భూమిలో వ్యవసాయం సాగు చేస్తూ జీవిస్తున్నాడు. గత రెండు మూడు సంవత్సరాల నుండి వ్యవసాయం కలిసి రాకపోవడంతో తను చేసిన అప్పు తీర్చే మార్గం లేక మనస్తాపానికి గురై ఉదయాన్నే తమ సొంత వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి అక్కడికక్కడే మృతి చెందాడు. తమ భార్య అన్నం లావణ్య వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన తమ భర్త ఇంటికి రాకపోవడం ఫోన్ చేస్తే ఎత్తకపోవడంతో వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగా అప్పటికే పురుగుల మందు తాగి పత్తి చేనులోనే విగతజీవిగా పడి ఉన్న మృతున్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపిస్తుండడంతో సమీప ప్రాంతంలోని రైతులు మృతుడు వద్దకు చేరుకున్నారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారని మునుగోడు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



108 వాహనాన్ని సద్వినియోగించుకోవాలి

● ఎమ్మెల్యే భాస్కర్‌రావు
నవతెలంగాణ-మిర్యాలగూడ
108 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో పట్టణానికి కేటాయించిన 108 నూతన వాహనాన్ని రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ సోమ భరత్‌కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో 108 వైద్య సేవలను వినియోగించుకోవచ్చు అన్నారు. ఆపదలో ఫోన్ చేసిన వెంటనే 108 అందుబాటులోకి వస్తుందని, ముందుగా ప్రాథమిక వైద్యం అందించి ప్రాణాలను నిలబెట్టుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కేశ రవి, ఎంపీపీ బాలునాయక్, జెడ్పీటీసీ సేవ్యానాయక్, సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, రవీందర్ నాయక్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంల మానవహారం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్
రాష్ట్రంలో పనిచేస్తున్న రెండోవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్ఓ కార్యాలయం నుండి గడియారం సెంటర్ వరకు భారీ ర్యాలీ, నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను న్యాయ బద్ధంగా ఆలోచించి పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంల సంఘం జిల్లా నాయకులు రత్నకుమారి, బి.నాగమణి, వసంత, వి.ఉమారాణి, వై.శోభా రాణి, జే.లలిత, సులోచన, పద్మ, ఎం. పార్వతి, జి.పుష్ప, చంద్రకళ, అండమ్మ, గీత, నాగమణి, ఫౌజియ, భాగ్య, సువర్ణ, టి.మంజుల, సరిత, కే. అనిత రేణుక, సంతోష, గీతరాని, హరిత, కవిత, భవాని, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి వి. లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని వినతి



నవతెలంగాణ-మర్రిగూడ
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో అవకతవకలు జరగకుండా ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇండ్లు ఇవ్వాలని శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్‌కు సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల సహాయ కార్యదర్శి నీలకంఠం, రాములు, నరసింహగౌడ్, పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యల పైనే ఉద్యమం

నవతెలంగాణ-దామరచర్ల
ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలు, సమస్యలపై అనునిత్యం పోరాటాలు చేస్తూ పరిష్కారం లభించేలా చేస్తున్న సంఘమే ఎస్ఎఫ్ఐ అని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండలం కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్, దామచర్ల మండల కార్యదర్శి వీరన్న, జగన్, తరుణ్, హుస్సేన్, శివ, సందీప్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

- నిందితుని అరెస్టు చేసిన పోలీసులు
- యువతి మృతితో శోకసంద్రంలో

ప్రేమ వేధింపులకు విద్యార్థిని బలి

లింగాలగూడెం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రేమ వేధింపులకు మరో విద్యార్థిని బలయింది. నల్లగొండ జిల్లా కనగల్లు మండలం లింగాలగూడెం గ్రామానికి చెందిన కదిరే మౌనిక(20)తండ్రి శంకరయ్య, యువకుని వేధింపులు తాళలేక గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా నల్లగొండలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మరణించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కనగల్ ఎస్సై ఎన్.అంతిరెడ్డి, చండూరు సిఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కనగల్లు మండలం లింగాలగూడెం గ్రామానికి చెందిన కదిరే మౌనిక జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీకాం మూడో సంవత్సరం చదువుతోంది. కళాశాలకు స్వగ్రామం నుండే ప్రతిరోజు వచ్చి పోతూ ఉండేది. ఈ క్రమంలో నల్లగొండ మండలం జీ. చిన్నారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బొల్లం శ్రవణ్ తనను ప్రేమించమని మౌనికను మూడు నెలలుగా వేధించసాగాడు. ఇదే క్రమంలో ఫోన్ నెంబర్ తీసుకొని తరచు ఫోన్లు చేస్తూ వేధించడంతో



పాటు ప్రేమించకపోతే చంపేస్తానని బెదిరించాడు. ఈనెల 9న మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో ఇంట్లో మౌనిక మాత్రమే ఉందని తెలుసుకున్న శ్రవణ్ మౌనిక ఇంటికి వెళ్లి ప్రేమించాలని బలవంతం పెట్టడంతోతో పాటు దాడి చేయడానికి ప్రయత్నం చేయగా మౌనిక కేకలు వేసింది. ఆ కేకలు విన్న చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకోవడంతో పారిపోవడానికి ప్రయత్నించిన శ్రవణ్‌ను పట్టుకొని దేహశుద్ధి చేసి కనగల్ పోలీసులకు అప్పగించారు. గత 20 రోజుల క్రితమే మృతురాలు కదిరే మౌనికకు పెళ్లి కుదిరింది. శ్రవణ్ వల్ల తన పరువు, కుటుంబం పరువు పోతుందని మనస్థాపానికి గురై ఇంటి వద్ద ఎవరు లేని సమయంలో గత బుధవారం గడ్డి మందు తాగింది. రాత్రి వాంతులు చేసుకోవడాని గమనించిన తల్లిదండ్రులు హుటాహుటిన నల్లగొండలోని ఓ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కదిరే మౌనిక గురువారం తెల్లవారుజామున 4 గంటలకు మృతి చెందింది. శుక్రవారం మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై నర్ర అంతిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు శ్రవణ్‌ను అరెస్టు చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతురాలి అంత్యక్రియలను లింగాలగూడెంలో నిర్వహించారు. కాగా పోస్టుమార్టం వద్ద మృతురాలి బంధువుల అర్ధనాదాలు అక్కడివారిని కన్నీరు తెప్పించింది. యువతి మృతితో లింగాలగూడెం శోకసంద్రంలో మునిగింది.

పోకిరిలను కఠినంగా శిక్షించాలి

పాలడుగు ప్రభావతి (ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి)

ప్రేమ వేధింపులను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆకతాయిల వేధింపులకు అడ్డుకట్ట వేయాలి. మౌనిక మృతికి ప్రేమ వేధింపులే కారణం. నిందితుడిని కఠినంగా శిక్షించాలి. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలి.

వ్యవసాయ గణనను పకడ్బందీగా రూపొందించాలి

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

11 వ వ్యవసాయ గణనను పకడ్బందీగా రూపొందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో వ్యవసాయ శాఖ ఎడి, ఎఓ, ఎఇఓ, మండల ఎఎస్‌ఓలకు 11 వ వ్యవసాయ గణనపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021-22 వ్యవసాయ గణనకు సంబంధించి మూడు దశల్లో చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రములో రాష్ట్ర ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్ డైరెక్టరు జి.దయానందం, డిప్యూటీ డైరెక్టరు శివకుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్య మాన్య నాయక్, స్టాటిస్టికల్ అధికారి రాజ్యం, మాస్టర్ ట్రైనీ దీప్తి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనూరాధ, టెక్నికల్ ఏఓ శ్రీనివాసులు, వ్యవసాయశాఖ ఎడి నీలిమ, వ్యవసాయ శాఖ అధికారులు, మండల ఎఎస్‌ఓలు పాల్గొన్నారు.

అప్పుల బాధతాళలేక యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో చోటుచేసుకుంది.ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై రాఘవేందర్ వివరాలు.. చౌటుప్పల్ మండలం చింతలగూడెం గ్రామానికి చెందిన కోమవెల్లీ రాజ్ కుమార్(38) అప్పులు బాధ తట్టుకోలేక రెండు రోజుల క్రితం గుడిమల్కపుర్ గ్రామ శివారులో క్రిమిసంహారక మందు తాగి చనిపోయింట్లు తెలిపారు. మృతుని తండ్రి బుచ్చిరెడ్డి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించడానికి ముందుంటా

నవతెలంగాణ- ఆలేరు రూరల్

విద్యార్థుల సమస్యలను ఉన్నట్లయితే ఎస్ఎస్ యుఐ ఎప్పుడు తోడుగా ఉంటుందని మండల ప్రెసిడెంట్ సుంకరి విక్రం అన్నారు.శు క్రవారం మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జల్లి నాగరాజు, రమేష్, రవి ,గణేష్, నవీన్ ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూళ్లను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - భువనగిరి

చదువు మధ్య మానేసిన వారికి ఓపెన్ స్కూల్ వరం లాంటిదని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓపెన్ స్కూల్ కన్వీనర్ జగదీశ్ అన్నారు. శు క్రవారం భువనగిరి మండల కేంద్రంలోని గవర్నమెంట్ హైస్కూల్ (జూక) సెంటర్‌ను సందర్శించి ఓపెన్ స్కూల్స్ అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్నసెంటర్లను వినియోగించుకొని అడ్మిషన్ పొందాలని సూచించారు. అడ్మిషన్లకు 9948751818 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాడు శ్రవణ్కుమార్, అడిస్పెంటు కో- ఆరినేటర్ కె.శ్రీనివాసరెడ్డి బాలకృష్ణ. సోమిరెడ్డి విజయలక్ష్మి, శేషాచారి, అశోక్, సరోజా మొదలగు ఉపాధ్యావతి. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రుల పర్యాటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

నేడు భూదాన్ పోచంపల్లికి మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి తెలిపారు నేతన్న విగ్రాహన ఆవిష్కరణ కార్యక్రమాన్ని, భారత్ ఇంటిగ్రేటెడ్ యూనిట్ సందర్శన, వెజిటేబుల్ మార్కెట్ దోబీఘాట్, సీసీ రోడ్డు పనులను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పోచంపల్లి హైండ్లూమ్ మార్కెట్ ప్రారంభోత్సవంతో పాటు సభ జరిగే స్థలాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై అధికారులతో స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి వివిధ కమిటీలతో వేర్వేరుగా సమావేశమై ఆయా ఏర్పాట్లపై సమీక్షించారు.

రామన్నపేట మండలంలోనే కొనసాగించాలి

- బాచుప్పల గ్రామ ప్రజల ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ -రామన్నపేట

నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు గ్రామాన్ని మండలం గా ఏర్పాటు చేస్తే ఆ మండలంలో చేరబోమని రామన్నపేట మండలంలోనే కొనసాగుతామని మండలంలోని బాచుప్పల గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానించారు. శుక్రవారం మండలంలోని బాచుప్పల గ్రామపంచాయతీ భవనంలో నిర్వహించిన గ్రామ సర్వసభ్య సమావేశం సర్పంచ్ బొక్క కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొక్క కృష్ణవేణి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ గ్రామ సర్వసభ్య సమావేశంలో గ్రామ ప్రజలందరూ నూటికి నూరు శాతం రామన్నపేట మండలంలోని మా బాచుపల్లి గ్రామం



ఉంటుందని, కొనసాగించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. నూతనంగా అమ్మనబోలు మండలంలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలు వెతికిస్తున్నారన్నారు. రామన్నపేట మండల కేంద్రమే మా గ్రామ ప్రజలకు అనుకూలంగా ఉంటుందని ప్రజలు కోరుకుంటున్నారని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఆప్షన్ సభ్యులు,మహిళలుపాల్గొన్నారు.

మధ్యాహ్నమే బడికి తాళం



నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మండలములోని ఐదు దొనాల తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకే తాళం వేసి ఉంది. శుక్రవారం రెండు నర గంటల సమయంలో నవ తెలంగాణ పాఠశాలను సందర్శించగా అర్థగంట ముందే పాఠశాల ఉపాధ్యాయుడు తాళం వేసి వెళ్లిపోయినట్లు ఆ తండా గిరిజనులు తెలిపారు.ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయుడు రెండు మూడు రోజులకోసారి బడితెరుస్తాడని వచ్చిన రోజు ఉదయం 11 గంటలకు మధ్యాహ్నం రెండు మూడు గంటలకే వెళ్లిపోతాడని ఆ తండా గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇతనికి అధికారుల అండదండలు ఉండడం వల్లనే విధులకు ఎగనామం పెడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారావు చేస్తూ పాఠశాలను పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం మేము ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని గిరిజనుల ఆవేదన వెల్లులిచ్చారు.

మున్సిపాలిటీలోని సమస్యల పరిష్కారం కోసం కృషి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సమస్యల పరిష్కారం కోసం తాను ఎంతో కృషిచేస్తున్నానని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని 20వ వార్డులోని షాదీఖానా సమీపంలో సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. 16వ వార్డులో తెలంగాణ హరితహారంలో భాగంగా ఇంటింటికి మొక్కలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎమ్‌డి.బాబాషరీఫ్, సుల్తాన్ రాజు, నాయకులు ఎమ్‌డి.ఖలీల్, కానుగుల వెంకటయ్య, సిలివేరు శ్రీశైలం, ఎమ్‌డి.అత్తార్‌పాషా, వీరమల్ల యాదయ్యగౌడ్, జమీర్, కానుగు శేఖర్, రాకేశ్‌రెడ్డి, సిలివేరు కృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డికి సన్మానం



నవతెలంగాణ-చౌటుప్పల్

కాంగ్రెస్‌పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షులు అండెం సంజీవరెడ్డిని శుక్రవారం చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గోద శ్రీనివాస్‌గౌడ్, కుర్నాల వెంకటేశ్, పన్నాల రాజిరెడ్డి, ఎర్ర విక్రమ్‌గౌడ్, నల్లంకి వెంకటేశ్‌గౌడ్ ఉన్నారు.

ఖైతాపురంలో పాల కల్తీ వ్యాపారం

వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ -చౌటుప్పల రూరల్

మండలంలోని ఖైతాపురం గ్రామంలో కల్తీ పాలు విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ దేవేందర్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా విలేకర్లకు వివరాలు వెల్లడించారు. చౌటుప్పల్ మండలం ఖైతాపురం గ్రామంలో కల్తీ పాల ప్యాకెట్లు తయారు చేస్తున్నారని ఈనెల 7న ఎస్‌ఓటి ,స్థానిక పోలీసులకు సమాచారం అందింది. గ్రామంలోని పాల వ్యాపారి కందగట్ల మల్లారెడ్డి(47) పాల కల్తీకి పాల్పడుతున్నట్లు సమాచారం రావడంతో రైడ్ నిర్వహించారు. సదరు వ్యాపారి ఇంటి నందు రెండు పాల క్యాన్లలో 40 లీటర్ల కల్తీ చేయబడిన పాలు, కేజీ బరువు గల 4 డాఫ్లార్ ప్యాకెట్ల మిల్క్ పౌడర్ ,1/2 లీటర్ హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ కొనసాగించాలి

నవతెలంగాణ-మోత్కూర్

గృహలక్ష్మి పథకం కోసం పేద ప్రజలు నిరంతరం దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణను కొనసాగించి రూ.5 లక్షలు ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంలో ఇండ్లు నిర్మాణం కోసం పేదలు అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకోవడానికి సమయం ఇవ్వాలని, ప్రభుత్వం అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో పత్రాల జాబితా నుంచి రేషన్ కార్డు ఉండాలన్న నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ ను గెలిపించడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్, కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు పసునూరి యాదయ్య, గుండు శ్రీను, గుండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలు చేయాలి

నవతెలంగాణ- భువనగిరి రూరల్

రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో తమ సాంస్కృతిక కళా ప్రదర్శనల ద్వారా తెలియజేప్పాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి జిల్లా కళాకారులకు సూచించారు.శు క్రవారం అదనపు కలెక్టర్ ను కళాకారులు కలిసినప్పుడు ప్రజలకు అర్థమయ్యే రీతిలో తమ కళా ప్రదర్శనలు ఉండాలని ఆయన వారికి సూచించారు. ఈ కళాకారుల వెంట జిల్లా పౌర సంబంధాల అధికారి పి వెంకటేశ్వరరావు ఉన్నారు.